



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 201 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 28 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :201 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 28 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## విజయవాడలో ముస్లింలకు ఇఫ్తార్ విందు...
# హాజరైన సీఎం చంద్రబాబు

- కొనసాగుతున్న రంజాన్ మాసం
- విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో ముస్లింలకు ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఏపీ సర్కారు
- ముస్లింలతో కలిసి నమాజ్ చేసిన చంద్రబాబు
- ప్రతి ముస్లిం కుటుంబాన్ని పైకి తీసుకువస్తామని హామీ

పెన్ పవర్ డెస్క్:ప్రస్తుతం పవిత్ర రంజాన్ మాసం కొనసాగుతుండడంతో ఏపీ ప్రభుత్వం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ముస్లింలతో కలిసి నమాజ్ చేశారు. వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, కూటమి పాలనలో ప్రతి ముస్లిం కుటుంబాన్ని పైకి తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడతామని హామీ ఇచ్చారు. పేదలతో నేనుండాలనేదే నా జీవితాశయం అని స్పష్టం చేశారు. పేదవాళ్లను పైకి తీసుకువచ్చేందుకే ఈ నెల 30న పీ4 అమలుకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు.



# ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించింది

- కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి పర్యటన
- పలు గ్రామాల్లో ప్రజలను కలిసిన వైనం
- ప్రజలు కాస్త ఓపిక పట్టాలని... చంద్రబాబు చెప్పినవన్నీ చేస్తారని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించిందని, కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు పాలనా సామర్థ్యం గురించి రాష్ట్ర ప్రజలకు తాను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పారిశ్రామికవేత్తలు ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నారంటే అందుకు చంద్రబాబు గారిపై ఉన్న నమ్మకమే కారణమన్నారు.
రెండో రోజు కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మోడల్ కాలనీ, కృష్ణదాసపల్లి, జరుగు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. మహిళలు తమపై తాము నమ్మకం పెట్టుకుని ధైర్యంగా ముందడుగు వేయాలని సూచించారు.

**కాస్త ఒపిక పట్టండి!**

ఎన్నికల్లో గెలుపు కోసం కొందరు సాధ్యం కాని హామీలు ఇస్తారు. కానీ చంద్రబాబు గారు చెప్పారంటే చేతల్లో చేసి చూపిస్తారు. ప్రజలు కాస్త ఓపిక పట్టాలి. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయి. ఒక ఇండస్ట్రీ తీసుకురావాలంటే అంత ఆషామాషీ కాదు. 2019 తర్వాత చంద్రబాబు గారు అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ నిలిచేది. పోలవరం పూర్తయ్యేది.

వివరాలు 2లో..

## కొడాలి నానిని ఫోన్ లో పరామర్శించిన జగన్

- గుండె సంబంధిత సమస్యలతో బాధ పడుతున్న కొడాలి నాని
- గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాని
- ధైర్యంగా ఉండాలని నానికి చెప్పిన జగన్



పెన్ పవర్ డెస్క్: వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నాని అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లో ఉంటున్న నానికి నిన్న ఛాతిలో నొప్పి రావడంతో గచ్చిబౌలిలో ఉన్న ఏఐజీ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.
కొడాలి నానికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని వైద్యులు నిర్ధారించారు. మూడు వాల్వ్ బ్లాక్ అయినట్టు గుర్తించారు. నానికి ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని ఆయన కుటుంబ సభ్యులకు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. మరోవైపు, కొడాలి నానిని వైసీపీ అధినేత జగన్ ఫోన్ లో పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని నానికి చెప్పారు. నాని ఆరోగ్యంపై ఏఐజీ ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడి పూర్తి వివరాలను తెలుసుకున్నారు.

# మా ప్రభుత్వంలో మాయ మాటలు చెప్పేవాళ్లు లేరు

## పోలవరం నిర్వాసితులతో సీఎం చంద్రబాబు





- పోలవరంలో చంద్రబాబు పర్యటన
- నిర్వాసితులతో ముఖాముఖి
- నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా
- 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని ధీమా
- 2027 నవంబరు నాటికే నిర్వాసితులకు పునరావాసం పూర్తి చేస్తామని వెల్లడి
- జగన్ కారణంగానే పోలవరం ఆలస్యమైందని ఆరోపణ
- రూ.10 లక్షల పరిహారం ఇస్తానన్న జగన్ ఒక్క పైసా కూడా విదల్చలేదని విమర్శలు



**అధికారంలో ఉన్న ఐదేళ్లలో జగన్ ఒక్కరోజైనా పోలవరంలో కనిపించారా?: సీఎం చంద్రబాబు**

పెన్ పవర్ డెస్క్:"పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 2026 డిసెంబర్‌కే పునరావాసం కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అధికారులను కోరుతున్నా. అందుకు అవసరమైన సిబ్బందిని ఇస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం నిర్వాసితులతో ముఖాముఖిలో పాల్గొన్నారు.

**ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి...**

2014లో తాము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారని సీఎం చంద్రబాబు అన్నారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ 2019లో వచ్చిన

వివరాలు 2లో..

## సైబర్ మోసాలు జరుగుతుంటే బ్యాంకులు ఏం చేస్తున్నాయి..

### మేనేజర్ల పాత్రపై హైకోర్టు సీరియస్



పెన్ పవర్ డెస్క్:సైబర్ నేరాల కేసుల్లో తెలంగాణ హైకోర్టు సీరియస్ కామెంట్స్ చేసింది. సైబర్ మోసాలు జరుగుతుంటే బ్యాంకులు ఏం చేస్తున్నాయని ప్రశ్నించింది. ఒకేరోజు ఒకే అకౌంట్ కు దాదాపు 5 కోట్ల రూపాయలు ట్రాన్స్ ఫర్ అవుతుంటే మేనేజర్లు ఏం చేస్తున్నారని

వివరాలు 2లో..

## దళిత యువతిపై అత్యాచారం కేసు...
## యువకుడికి 27 ఏళ్ల జైలు శిక్ష



- శిక్షను ఖరారు చేసిన నల్గొండ జిల్లా అదనపు సెషన్స్ ఎస్సీ, ఎస్టీ కోర్టు
- వివిధ అంశాల ఆధారంగా 27 ఏళ్ల జైలు శిక్ష ఖరారు
- జైలు శిక్షతో పాటు రూ. 2,000 జరిమానా

పెన్ పవర్ డెస్క్:దళిత యువతిపై అత్యాచారం కేసులో నల్గొండ జిల్లా అదనపు సెషన్స్ ఎస్సీ, ఎస్టీ కోర్టు నిందితుడికి శిక్షను ఖరారు చేసింది. ఒకే కేసులో వివిధ అంశాల ఆధారంగా

వివరాలు 2లో..

# భారత్ పర్యటనకు రష్యా ప్రెసిడెంట్ పుతిన్..

- మోదీ ఆహ్వానం మేరకు ఇండియాకు వస్తున్న పుతిన్
- గత ఏడాది జులైలో రష్యాలో పర్యటించిన మోదీ
- భారత్ కు రావాలంటూ పుతిన్ కు ఆహ్వానం
- పుతిన్ భారత్ పర్యటనకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్న రష్యా విదేశాంగ మంత్రి



న్యూఢిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు రానున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పుతిన్ భారత్?లో పర్యటిస్తారని రష్యా విదేశాంగ శాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్ వెల్లడించారు. 2022లో ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ తొలి విదేశీ పర్యటన

వివరాలు 2లో..

## వల్లభనేని వంశీకి ఎదురుదెబ్బ...
## బెయిల్ పిటిషన్ కొట్టివేసిన కోర్టు

- గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు
- వంశీ బెయిల్ పిటిషన్ ను తిరస్కరించిన జడ్జి
- కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురి బెయిల్ పిటిషన్లు కూడా కొట్టివేత

వివరాలు 2లో..



వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సీఐడీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను సీఐడీ కోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్ పై మంగళవారం నాడు ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. వంశీకి బెయిల్ ఇవ్వొద్దని... బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని

## ఓలా, ఉబెర్ లకు పోటీ..
## రోడ్లపైకి ప్రభుత్వ 'సహకార్ ట్యాక్సీ'

- 'సహకార్ ట్యాక్సీ'... ఊబర్, ఓలా, ర్యాపిడోలకు దీటుగా కేంద్రం నూతన విధానం
- పార్లమెంటులో ప్రకటన చేసిన అమిత్ షా
- డ్రైవర్లకే లాభాలు, కార్పొరేట్ సంస్థలకు వాటా ఇవ్వాల్సిన పనిలేదని వెల్లడి
- త్వరలోనే టూ వీలర్, ఆటో, ఫోర్-వీలర్ ట్యాక్సీల నమోదు
- రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా సహకార్ ట్యాక్సీ సేవలు అందుబాటులోకి!

వివరాలు 2లో..



# పుతిన్ మరణం దగ్గరలోనే!



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలోనే మరణిస్తారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. పుతిన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఇటీవల ఆయనకు గుండెపోటు వచ్చిందని తమకు సమాచారం ఉందని ఆయన వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ జెలెన్ స్కీ ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

- రష్యా ప్రెసిడెంట్ పుతిన్ పై జెలెన్ స్కీ షాకింగ్ కామెంట్స్
- పుతిన్ త్వరలో చనిపోతారని జోస్యం
- అనారోగ్యంతో బాధపడుతున్నాడని తమకు సమాచారం ఉందన్న జెలెన్ స్కీ
- ఆయన మరణంతోనే యుద్ధం ఆగుతుందని వ్యాఖ్య

## భారీ విరాళాలు
# అందుకున్న టీటీడీ

- ఇటీవల టీటీడీకి భారీగా విరాళాలు
- రూ.2.45 కోట్ల విరాళాలు
- సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



పెన్ పవర్ డెస్క్:ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తుల నుంచి భారీ విరాళాలు అందుకుంటోంది. ఏకంగా రూ.2.45 కోట్లు విరాళాల రూపంలో అందాయి. దీనికి సంబంధించిన వివరాలను

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జమిలీకి జై కొట్టేస్తున్నారు...

దేశంలో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది భారతీయ జనతా పార్టీ. 2014, 2019, 2024 ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టింది. అటు చాలా రాష్ట్రాల్లో సైతం రాగలిగింది. ఇంకొన్ని రాష్ట్రాల్లో మిత్రపక్షాలతో కలిసి అధికారాన్ని పంచుకుంటుంది. ఎలా చూసినా బిజెపి బలమైన శక్తిగా ఉంది. అందుకే ఈ శక్తిని పదిల పరుచుకునేందుకు బిజెపి సరికొత్త ప్రయోగం 'జమిలి' వైపు అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ మాట చాలా రోజులుగా వినిపిస్తోంది. తెర వెనుక కార్యాచరణ జరుగుతోంది. అయితే తాజా పరిస్థితులను చూస్తుంటే మాత్రం బిజెపి జమిలి వైపేనని తేలిపోతోంది.మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి ఆశించిన ఫలితాలు రాలేదు. బిజెపి సొంతంగానే మ్యాజిక్ ఫిగర్ దాటుతుందని అంతా అంచనా వేశారు. కానీ జనాలు అవకాశం ఇవ్వలేదు. మ్యాజిక్ ఫిగర్ కు 40 సీట్లు దూరంగా బిజెపి ఉండిపోయింది. అటువంటి సమయంలోనే తెలుగుదేశం పార్టీతోపాటు నితీష్ పార్టీ అండగా నిలిచింది. అప్పుడే జమిలీ ఎన్నికల ఆలోచనకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. జమ్మూ కాశ్మీర్ తో పాటు ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందులు ఎదురయ్యేసరికి జమిలి అంశం పక్కన పెట్టింది బిజెపి.తర్వాత మహారాష్ట్ర, 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రావడంతో జమిలిపై కదలిక వచ్చింది. వచ్చే ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని బిజెపి భావిస్తోంది. తద్వారా కాంగ్రెస్ పార్టీకి ఉన్న రికార్డులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇప్పుడు బిజెపి పరిస్థితి బాగుంది. ఆ పార్టీపై పాజిటివ్ ప్రచారం ఉంది. అందుకే ఇటువంటి సమయంలో జమిలి ఎన్నికల ద్వారా అనుకున్నది సాధించాలని చూస్తోంది. ఇప్పటికే జమిలి బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చింది. ఆరు నెలల పాటు అధ్యయనం కూడా ముగిసింది. బిజెపి పాలిత రాష్ట్రాలే ఇప్పుడు ఎక్కువగా ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో బలమైన మిత్రపక్షాలు కూడా కొనసాగుతున్నాయి. అందుకే జమిలీపై ఏకాభిప్రాయానికి వచ్చి.. ముందస్తు ఎన్నికలకు సిద్ధపడుతోంది బీజేపీ. మరి కాషాయ దళం ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.ప్రస్తుతం కేంద్రంలో పాలుపంచుకుంటున్న కీలక నేత చంద్రబాబు సైతం జమిలి కి జై కొట్టారు. అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగితే ఖర్చు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. ఇది దేశానికి అవసరం కూడా అన్నారు. అయితే బిల్లు ప్రకారం, దేశంలో జమిలి ఎన్నికలు 2034 నుంచి జరిగే అవకాశముంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్నాక జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్‌సభ తొలి సిటింగ్ డేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలు కూడా లోక్‌సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలన్నీ ఏకకాలంలో జరుగుతాయి. లోక్‌సభగానీ, అసెంబ్లీగానీ పూర్తికాలం ముగియక ముందే రద్దయితే వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది. ఉదాహరణకు 2029 మేలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం ఏర్పడే 19వ లోక్‌సభ మొదటి సిటింగ్ తేదీని రాష్ట్రపతి జూన్ 1గా నిర్ధరిస్తే ఆ తర్వాత ఏర్పడే అసెంబ్లీలన్నీ ఆ లోక్‌సభతోపాటే ముగుస్తాయి. దీనివల్ల ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. 2004 నుంచి కూడా వాటి ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుగుతున్నందున 2029, 2034లోనూ అదే విధానం కొనసాగుతుంది. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు తదుపరి అసెంబ్లీ ఎన్నిక 2028 నవంబరు- డిసెంబరులో జరిగి 2033 నవంబరు వరకూ మనుగడలో ఉంటాయి. 2029లో ఏర్పడే 19వ లోక్‌సభ కాలపరిమితి 2034 మేలో ముగియనున్నందున 2033లో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు, 2034 లోక్‌సభ ఎన్నికలకు మధ్య ఏర్పడే 6 నెలల వ్యవధికి రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. 2028 మే, జూన్ నెలల్లో జరిగే కర్ణాటక, త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ లాంటి రాష్ట్రాల అసెంబ్లీలు 2033 మే, జూన్‌లలో ముగుస్తాయి. 2034తో జరిగే లోక్‌సభ ఎన్నికలతో వీటికి ఏడాది వ్యవధి ఉంటుంది కాబట్టి ఆ ఏడాదికే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారా లేదంటే వాటికీ రాష్ట్రపతి పాలన అమలు చేస్తారా అన్నది చూడాలి. మిగిలిన రాష్ట్రాల్లోనూ ముందూ వెనుకా ఎన్నికలు ఉండటంతో ఏం చేస్తారన్నది వేచి చూడాలి.మరోవైపు బీహార్ లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. అక్కడ ఎన్డిఏ భాగస్వామ్య పక్షం అధికారంలో ఉంది. ఆ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జమిలి జరిగితే తప్పకుండా సీఎం నితీష్ కుమార్ ఆహ్వానిస్తారు. అయితే ఈ విషయంలో పక్కా ఆలోచనతో అడుగులు వేస్తోంది భారతీయ జనతా పార్టీ. జమిలి ద్వారా సరికొత్త రికార్డులను క్రియేట్ చేయాలని చూస్తోంది.

# మా ప్రభుత్వంలో మాయ మాటలు చెప్పేవాళ్లు లేరు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా నిర్వాసితుల గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని విమర్శించారు. కనీసం వారి సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోదీని ఒప్పించినట్లు తెలిపారు. వీలైనంత వరకు నిర్వాసితులకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లామన్నారు.

రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారని మండిపడ్డారు. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు.

**గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారు...**

తాను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశానని, 33 సార్లు ప్రాజెక్టును సందర్శించానని ముఖ్యమంత్రి తెలిపారు. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే నిర్వాసితులు ఈ పాటికే స్థిరపడేవారని తెలిపారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ. 2,500 కోట్ల ఆదాయం వచ్చేదన్నారు. దాన్ని కూడా ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగిపోయిందని తెలిపారు.

**మా ప్రభుత్వంలో మాయమాటలు చెప్పేవారు లేరు...**

పునరావాసం కల్పించిన తర్వాత నిర్వాసితుల ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. నిర్వాసితులు ధైర్యంగా ఉండాలని, ఇది మీ ప్రభుత్వం... మనందరి ప్రభుత్వమన్నారు. మంచిని మంచిగా చెబితే మరింత మంచి జరుగుతుందని తెలిపారు. మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో దళారులు, దొంగలు, మోసగాళ్లు, మాయ మాటలు చెప్పేవారు అస్సలు లేరని తెలిపారు. ప్రాజెక్టు కోసం గిరిజనులు ఎక్కువ త్యాగం చేశారని, ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా తమ కూటమి ప్రభుత్వం అందిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. నిర్వాసితులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలన్నది తమ లక్ష్యమని అన్నారు. 2027 నవంబరు నాటికే ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం ఏర్పాటు పూర్తి చేయాలని భావిస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదిలే ముందే పునరావాస చర్యలు పూర్తవుతాయని తెలిపారు. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. రూ.829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో వేసిన ఘనత తమది అని చంద్రబాబు ఉద్ఘాటించారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.10 లక్షల పరిహారం ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక పైసా కూడా విదల్చలేదని మండిపడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వరదలు వస్తే ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. ఎప్పుడో పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టు జగన్ కారణంగానే ఆలస్యమైందని విమర్శించారు. 2019 ఎన్నికల్లోనూ టీడీపీ గెలిచి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయి ఉండేదని అన్నారు. పనులు ఆలస్యం కావడంతో పోలవరం వ్యయం భారీగా పెరిగిపోయిందని వెల్లడించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్కనాడైనా జగన్ పోలవరంలో కనిపించారా? అని చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. తాను సోమవారాన్ని పోలవరం వారంగా మార్చుకుని పనిచేశానని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి పోలవరం పనులపై దృష్టి సారించామని, వీలైనంత త్వరగా పరిహారం అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

కాగా, కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారని, దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, అధికారులు కూడా పాల్గొన్నారు.

# ఓలా, ఉబెర్ లకు పోటీ.. రోడ్లపైకి ప్రభుత్వ 'సహకార్ ట్యాక్సీ'

- మొదటి పేజీ తరువాయి

ప్రముఖ ట్యాక్సీ సేవల సంస్థలు ఓలా, ఊబర్, ర్యాపిడోలకు దీటుగా కేంద్ర ప్రభుత్వం కూడా ట్యాక్సీ సేవల రంగంలోకి అడుగుపెడుతోంది. ప్రైవేటు సంస్థలకు పోటీగా కేంద్ర ప్రభుత్వం 'సహకార్ టాక్సీ' పేరుతో కొత్త ట్యాక్సీ సేవలను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా బైక్, క్యాబ్ మరియు ఆటో సేవలను అందిస్తుంది.

పెద్ద కార్పొరేషన్లతో లాభాలను పంచుకోవాల్సిన అవసరం లేకుండా, డ్రైవర్లు నేరుగా సంపాదించే ప్రత్యామ్నాయ రవాణా సేవను అందించడమే ఈ చర్య యొక్క ముఖ్య ఉద్దేశం. దేశవ్యాప్తంగా టూ-వీలర్ ట్యాక్సీలు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్ ట్యాక్సీలను సహకార్ ట్యాక్సీ వ్యవస్థ కింద నమోదు చేసుకోవడం జరుగుతుందని కేంద్ర హోం మంత్రి, సహకార శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటులో ఈ కార్యక్రమాన్ని ప్రకటించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'సహకార్ సే సమృద్ధి' అనేది కేవలం నినాదం కాదని, దీనిని సాకారం చేయడానికి సహకార మంత్రిత్వ శాఖ గత మూడున్నర సంవత్సరాలుగా రాత్రింబవళ్లు పనిచేసిందని షా అన్నారు. రాబోయే నెలల్లో సహకార్ ట్యాక్సీ సేవను ప్రారంభించనున్నట్లు షా పేర్కొన్నారు.

ప్రైవేట్ కంపెనీల మాదిరిగా కాకుండా, ప్రభుత్వం మద్దతుతో నడిచే సహకార్ ట్యాక్సీ సేవ ద్వారా వచ్చే ఆదాయం అంతా డ్రైవర్లకే చెందుతుందని, ఇది వారికి ఆర్థికంగా ఎక్కువ ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. సహకార్ సేవ ద్వారా వచ్చే లాభాలు ఏ పెద్ద పారిశ్రామికవేత్తకు వెళ్లవు, వాహనాల డ్రైవర్లకు మాత్రమే వెళతాయని అమిత్ షా స్పష్టం చేశారు.

అదనంగా, దేశంలోని సహకార వ్యవస్థలో బీమా సేవలు అందించేందుకు ఒక సహకార బీమా కంపెనీ కూడా ఏర్పాటు చేస్తామని షా చెప్పారు. తక్కువ సమయంలోనే ఇది ప్రైవేట్ రంగంలోనే అతిపెద్ద బీమా కంపెనీగా అవతరిస్తుందని అన్నారు. ఈ కొత్త కార్యక్రమం ప్రయాణికులకు నమ్మకమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన రవాణా ఎంపికను అందించడంతో పాటు డ్రైవర్లకు సాధికారత అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు అమిత్ షా వివరించారు.

ఇలాంటి సహకార ట్యాక్సీ విధానమే 'యాత్రి సాథీ' పేరుతో పశ్చిమ బెంగాల్‌లో ఇప్పటికే నడుస్తోంది. ఇది మొదట్లో కోల్‌కతాలో మాత్రమే అందుబాటులో ఉండేది. ప్రస్తుతం సిలిగురి, అసన్సోల్ మరియు దుర్గాపూర్ వంటి నగరాలకు విస్తరించింది. యాత్రి సాథి శీఘ్ర బుకింగ్‌లు, స్థానిక భాషల మద్దతు, సరసమైన ఛార్జీలు మరియు రౌండ్-ది-క్లాక్ కస్టమర్ సహాయాన్ని అందిస్తూ ప్రయాణికులలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2022లో, కేరళ ప్రభుత్వం సొంతంగా ఆన్‌లైన్ ట్యాక్సీ సేవ 'కేరళ సవారి'ని ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. తక్కువ వినియోగం కారణంగా ఇది మూతపడినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సవరించిన ఛార్జీలు మరియు మెరుగైన సాఫ్ట్‌వేర్‌తో తిరిగి ప్రారంభించాలని యోచిస్తోంది.

# ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించింది

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్రాన్ని చంద్రబాబు నిలబెడతారు. రాష్ట్రమంతటా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు, సోలార్ ప్యానల్స్ ఏర్పాటు సహా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇక్కడ నీటి సమస్య తీర్చేందుకు వీలైనంత త్వరగా హంద్రీనీవా పూర్తిచేసి అందరికీ నీరు అందిస్తారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఏం చేసిందో ప్రజలు,పారిశ్రామివేత్తలకు తెలుసు.

**డ్వాక్రాతో మహిళల జీవితాల్లో వెలుగులు**

ఇక్కడికి వచ్చిన మహిళలందరికీ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు. మహిళలు ఒకసారి చెబితే చాలు చక్కగా వింటారు. మహిళల్లో నాయకత్వ లక్షణాలు ఉండబట్టే కుటుంబాన్ని తీర్చిదిద్దుతున్నారు. మహిళల కోసం సీఎం చంద్రబాబు అనేక పథకాలు అమలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో మగవారిని మించి విజయాలు సాధించాలని చంద్రబాబు కోరుకుంటూ ఉంటారు.

మహిళలు డబ్బు కోసం ఇబ్బంది పడకూడదని, వారు ఆర్థికంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతోనే డ్వాక్రా సంఘాలు స్థాపించారు. ఒకప్పుడు వందా , రెండు వందల కోసం ఇతరులపై ఆధారపడిన స్త్రీలు నేడు బ్యాంకు లావాదేవీలు స్వయంగా చూసుకునే స్థాయికి చేరారంటే అది చంద్రబాబు తీసుకొచ్చిన డ్వాక్రాతోనే సాధ్యమైంది.మగవాళ్లతో సమానంగా ఉద్యోగాలు చేస్తూనే మహిళలు ఇంటి బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తిస్తున్నారు. పిల్లల చదువులు చూసుకుంటున్నారు. వ్యాపారంలోకి రాకముందు నేను ఇంటి నుంచి బయటకు రావాలంటేనే సిగ్గుపడే దాన్ని. నేను ఏమైనా చేయగలను అనే ధైర్యం బిజినెస్ లోకి అడుగుపెట్టాకే వచ్చింది. మీ గౌరవం కోసం మీరు పనిచేయండి. మహిళలు తమ సంపాదనను ముందుగా వారి అవసరాలకు వినియోగించుకోవాలి" అని నారా భువనేశ్వరి అన్నారు.

# భారత్ పర్యటనకు రష్యా ప్రెసిడెంట్ పుతిన్..

- మొదటి పేజీ తరువాయి

ఇదే కావడం గమనార్హం. కాగా, పుతిన్ భారత పర్యటనపై సెర్గీ లావ్రోవ్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ భారత ప్రధానిగా మూడోసారి తిరిగి ఎన్నికైన తర్వాత తొలుత రష్యాలో పర్యటించారు. కజాన్?లో జరిగిన బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనడంతో పాటు.. పుతిన్?తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పుతిన్?ను భారత్?లో పర్యటించాలని అప్పుడు మోడీ కోరారు. ప్రధాని మోడీ ఆహ్వానాన్ని అంగీకరించిన పుతిన్.. త్వరలో భారతదేశాన్ని సందర్శిస్తారు' అని పేర్కొన్నారు. పుతిన్ భారత పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయని.. ఇంకా పూర్తి షెడ్యూల్ ఖరారు కాలేదని తెలిపారు. మోడీ అప్పుడు రష్యాలో పర్యటించగా.. ఇప్పుడు భారత్?లో పర్యటించడం పుతిన్ వంతు అని అన్నారు. కాగా, ప్రధాని మోడీ 2024, జూలైలో రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. భారత ప్రధానిగా మూడోసారి పగ్గాలు చేపట్టిన వెంటనే రష్యాలో పర్యటించిన మోడీ.. కజాన్?లో జరిగిన బ్రిక్స్ ఆర్థిక సదస్సులో పాల్గొన్నారు. అలాగే.. రష్యా అధ్యక్షుడు పుతిన్?తో ప్రత్యేకంగా భేటీ అయ్యి.. భారత్, రష్యా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఈ పర్యటన సందర్భంగానే పుతిన్?ను భారత్?లో పర్యటించాలని కోరారు. తాజాగా ప్రధాని మోడీ ఇన్విటేషన్?కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన పుతిన్.. త్వరలో భారత్?లో పర్యటించబోతున్నాడు. దాదాపు మూడేళ్లుగా రష్యా-ఉక్రెయిన్ మధ్య భీకర యుద్ధం జరుగుతోంది. వార్ పీక్ స్టేజ్?లో ఉన్న వేళ పుతిన్ భారత పర్యటనకు రావాలనుకోవడం ప్రపంచ దేశాల్లో చర్చనీయాంశంగా మారింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో మొదటి నుంచి ఇండియా న్యూట్రల్ విధానం అవలభిస్తోంది. అటు రష్యాకు గానీ.. ఇటు ఉక్రెయిన్?కు గానీ మద్దతు తెలపలేదు.

# వల్లభనేని వంశీకి ఎదురుదెబ్బ... బెయిల్ పిటిషన్ కొట్టివేసిన కోర్టు

- మొదటి పేజీ తరువాయి

సీఐడీ తన వాదనలు వినిపించింది. వంశీ అనారోగ్యంతో బాధపడుతున్నారని, మానవతా కోణంలో బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు.ఈ క్రమంలో తీర్పును రిజర్వ్ చేసిన జడ్జి... కాసేపటి క్రితం తీర్పును వెలువరించారు. వంశీ బెయిల్ పిటిషన్ ను కొట్టివేశారు. వంశీతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కూడా తిరస్కరించారు.

## పుతిన్ మరణం దగ్గరలోనే!

- మొదటి పేజీ తరువాయి

పుతిన్ అనారోగ్యంతో బాధపడుతున్నారంటూ ఇటీవల జరిగిన ప్రచారం నేపథ్యంలో జెలెన్ స్కీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

**జెలెన్ స్కీ ఇంకా ఏమన్నారంటే..**

"పుతిన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. త్వరలో ఆయన మరణిస్తారు. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగిసిపోతుంది. ఇరుదేశాల మధ్య శాంతి నెలకొనడం రష్యాకు ఇష్టం లేదు. యుద్ధం ఆపేయాలని రష్యాపై ఒత్తిడి తీసుకురావాలి" అని జెలెన్ స్కీ ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు. కాగా, అమెరికా ప్రతిపాదించిన పాక్షిక కాల్పుల విరమణకు ఉక్రెయిన్ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ విషయంలో రష్యాను ఒప్పించేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. అమెరికా ప్రతినిధులు సౌదీ అరేబియా వేదికగా రష్యాతో చర్చలు జరుపుతున్నారు.

# భారీ విరాళాలు అందుకున్న టీటీడీ

- మొదటి పేజీ తరువాయి

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. టీటీడీ చేపడుతున్న వివిధ పథకాలకు భక్తులు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని తెలిపారు. చెన్నైకి చెందిన జినేశ్వర్ ఇన్ ఫ్రా వెంచర్స్ సంస్థ టీటీడీ ఎస్వీ అన్నదాన ట్రస్టుకు రూ.1 కోటి విరాళం అందించగా, శ్రీలంకకు చెందిన మరో భక్తుడు అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1 కోటి విరాళం ఇచ్చాడని బీఆర్ నాయుడు వివరించారు. నోయిడాకు చెందిన పసిఫిక్ బీపీవో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శ్రీవెంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.45 లక్షలు విరాళంగా అందించినట్టు తెలిపారు.

## దళిత యువతిపై అత్యాచారం కేసు... యువకుడికి 27 ఏళ్ల జైలు శిక్ష

- మొదటి పేజీ తరువాయి

27 ఏళ్ల జైలు శిక్షను విధిస్తూ తీర్పును వెలువరించింది. నిందితుడు దళిత యువతిని ప్రేమ, పెళ్లి పేరిట నమ్మించి అత్యాచారం చేశాడు. ఇందుకు పదేళ్ల జైలు శిక్ష, రూ. 1,000 జరిమానా విధించింది. దళిత యువతిని మోసగించినందుకు మరో పదేళ్లు, పెళ్లి పేరుతో మోసగించినందుకు మరో ఏడేళ్లు జైలు శిక్ష విధించడంతో పాటు రూ. 1,000 జరిమానా విధించింది. మొత్తం 27 ఏళ్ల పాటు జైలు శిక్షను ఖరారు చేస్తూ నల్గొండ జిల్లా అదనపు సెషన్స్ ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి తీర్పు ఇచ్చారు.

# సైబర్ మోసాలు జరుగుతుంటే బ్యాంకులు ఏం చేస్తున్నాయి..

- మొదటి పేజీ తరువాయి

మండిపడింది. సైబర్ మోసాలపై బ్యాంకుల పాత్రపై గురువారం (మార్చి 27) హైకోర్టు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఇటీవల ఒకే ఖాతాకు ఒక్కరోజులోనే 5 కోట్ల రూపాయలు ట్రాన్స్ ఫర్ కావడంపై ఆరా తీసింది. కేరళలోని ఎర్నాకుళం ఎస్బీఐ బ్యాంక్ కీజ్మాడ్ శాఖపై తెలంగాణ హైకోర్టు ఆరా తీసింది. సైబర్ నేరగాళ్లు అమాయకుల అకౌంట్లనుంచి అంత మొత్తంలో కొల్లగడుతుంటే బ్యాంకు మేనేజర్ ఏం చేస్తున్నారని మండిపడింది. ఈ సందర్భంగా బ్యాంకులో కరెంట్ అకౌంట్స్ తెరిచేందుకు ఆర్బీఐ నిబంధనలు పాటించారా అని ప్రశ్నించింది. %=దీ×% నిబంధనలను పాటించారో లేదో రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ క్రమంలో బ్రాంచ్ మేనేజర్ %చీఎ% శ్రావణ్ కుమార్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల డిజిటల్ అరెస్ట్ పేరుతో వరవరావు అనే వ్యక్తి 50 లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడు. అదే రోజు భారత్ ఎంటర్ ప్రైజెస్ ఖాతాలోకి ఒకే రోజు 5 కోట్ల రూపాయలు బదిలీ అయ్యాయి. చాలా మంది బాధితుల నుంచి 5 కోట్ల రూపాయలు కాజేశారు సైబర్ నేరగాళ్లు. అకౌంట్లో డబ్బు డిపాజిట్ , విత్ డ్రా విషయంలో బ్యాంకు మేనేజర్ వైఫల్యం చెందారని హై కోర్ట్.. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

# జగన్ ను కలిసిన జమ్మలమడక



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 27 :**వైయస్సార్ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్, మాజీ ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్, జమ్మలమడక నాగమణి గురువారం తాడేపల్లి కేంద్ర కార్యాలయం లో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.గురువారం జరిగిన ఆత్మీయ సమావేశంలో పార్టీకి పునర్ వైభవం తెచ్చేందుకు పార్టీని బలోపేతం చేసేందుకు అనుసరించ వలసిన విధివిధానాలు,అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకుని వెళ్లాలి అనే అంశాలపై పలు విషయాలు చర్చించడం జరిగింది.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ। డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ। తూర్పు గోదావరి। పశ్చిమ గోదావరి। ఏలూరు

## తాళ్లూరు లిఫ్టుకు మరమతులకై సీఎంకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 27:** పోలవరం ప్రాజెక్టు పనులపై సమీక్షా సమావేశం నిర్వహించేందుకు పోలవరం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కలిసారు. పుష్కర ఎత్తిపోతల పథకం అంతర్భాగం తాళ్లూరు లిఫ్ట్ పి ఎస్ సి పైప్ లైన్లు పూర్తిగా పాడైపోవడంతో వాటి స్థానంలో ఎమ్మెస్(ఐరన్ పైపులు) పైప్ లైన్ మంజూరు చేయాలని సీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో పుష్కర ఎత్తిపోతల పథకంలో పోలవరం కాలువ 45 కిలోమీటర్ల నుండి 195 కిలోమీటర్ వద్ద గల తాళ్లూరు లిఫ్ట్ సంబంధించిన పి ఎస్ సి (సిమెంట్) పైప్ లైను పూర్తిగా పాడైపోవడం వల్ల గత సీజన్ లో 31000 ఎకరాలకు సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయారు. ఈ లిఫ్టు యొక్క పైప్ లైన్ కు ఎమ్మెస్(ఐరన్ పైపు) పైప్ లైన్ వేయుటకు ఇరిగేషన్ అధికారులు 52 కోట్లు రూపాయలు అంచన వేశారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు జగ్గంపేట వచ్చినప్పుడు పుష్కర రైతులు, నేను ఈ స్కీము రిపేర్ చేసి రైతులను ఆదుకోవాలని కోరగా చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెస్ పైప్ లైన్లు వేసి పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కావున 52 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించి రైతులను ఆదుకోవాలని వినతిపత్రంతో పాటు ఎస్టిమేట్ కాపీని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సాయి ప్రసాద్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.

# శ్రీసత్యసాయి సిబ్బందికి రెండు నెలల జీతాలు అందజేత

## ఎమ్మెల్యే, ఉపముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సిబ్బంది




**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 27 :** గత 24 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న శ్రీ సత్యసాయి త్రాగునీటి సరఫరా సిబ్బంది కష్టాలకు చలించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వారికి అండగా నిలిచి తక్షణ చర్యగా ప్రభుత్వం నుండి వారికి రెండు నెలల జీతాలు అందేందుకు కృషి చేశారు. శ్రీ సత్య సాయి త్రాగునీటి సరఫరా సిబ్బంది తనను కలిసినప్పటి నుండి పలుమార్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు వీరి సమస్యను తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించవలసిందిగా విన్నవించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషితో సిబ్బంది రెండు నెలల జీతాలు 20 లక్షల రూపాయలు చెక్కును గురువారం రాజమహేంద్రవరంలో జరిగిన కార్యక్రమంలో పర్యాటక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ జిల్లా కలెక్టర్ ప్రశాంతి చేతులమీదుగా బత్తుల బలరామకృష్ణ శ్రీసత్యసాయి త్రాగునీటి సిబ్బందికి అందజేశారు. గత 24 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రీ సత్య సాయి త్రాగునీటి సరఫరా సిబ్బందికి రెండు నెలలు జీతాలు అందజేసినందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని శ్రీ సత్య సాయి మంచినీటి పథకం మెయింటినెన్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కట్టమూరు వీరబాబు కార్యదర్శి ఇసాక్ ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ ఐ శ్రీనివాస్ ట్రెజరర్ కే రామకృష్ణలు తెలిపారు. మా సమస్యల పట్ల ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించినందుకు చాలా ఆనందంగా ఉందని రావాలసిన బకాయిలు ఏప్రిల్ నెలాఖరులోగా చెల్లిస్తామని మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ,మంత్రి ,అధికారులు హామీ ఇచ్చారని యూనియన్ అధ్యక్షులు కట్టమూరు వీరబాబు తెలిపారు. మా సమస్యను ఉపముఖ్యమంత్రి ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లి పరిష్కరించడానికి కృషిచేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు మా కుటుంబాల తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని మా ఇతర సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిష్కరిస్తారనే నమ్మకం మాకు ఉందని యూనియన్ అధ్యక్షుడు వీరబాబు ధీమా వ్యక్తం చేశారు.



## వైభవంగా నందీశ్వరునికి రుద్రాభిషేకం

**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 27:** పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో నందీశ్వరునికి గురువారం సాయంత్రం పలు పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ ప్రదోషకాలంలో నందీశ్వరస్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పుష్పాలంకరణ, పంచహారతులు, తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితులు ఆరాధ్యుల చిరంజీవిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాలను అధిక సంఖ్యలో భక్తులు హాజరై వీక్షించి తరించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు.

## పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన ముఖ్యమంత్రి





**జీలుగుమిల్లి ,పెన్ పవర్, మార్చి 27 :**పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి నిర్వాసితులను అన్ని విధాల ఆదుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం పోలవరం ప్రాజెక్టును అధికారులతో ,నాయకులతో కలిసి ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి పరిశీలించారు. పనుల పురోగతిని గూర్చి అధికారులతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కోసం నిర్వాసితులు త్యాగాలు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి సహాయపడడం మరువలేనిదని అన్నారు. 2014 -19 ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో 43 11 కోట్లు నిర్వాసితులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్వాసితులను పట్టించుకోలేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలంటే తెలంగాణలోని ఏడు మండలాలు విలీనం చేయాలని ప్రధాని తో మాట్లాడి ఒప్పించినట్లు తెలిపారు. నిర్వాసితుల కు మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మరల అధికారం చేపట్టిన వెంటనే నిర్వాసితులకు 828 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు .ప్రాజెక్టు సమీపంలో ఉన్న మహానందీశ్వర స్వామి ఆలయానికి భక్తులను వెళ్లే విధంగా చూడాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కోరగా సానుకూలంగా స్పందించారని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ తెలిపారు. పోలవరం నియోజకవర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఏలూరు జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి, ఎమ్మెల్యేలు, అధికారులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ సమస్య పరిష్కారం దిశగా సీఎం, డిప్యూటి సిఎం హామీ

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సొంత నిధులతో రెండు నెలల జీతాల చెల్లింపు




**సీతానగరం, పెన్ పవర్, మార్చి27:**
పురుషోత్తమ పట్నం శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ ఉద్యోగుల సమస్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, సాధ్యమైనంత తొందరలో జీతాలు చెల్లింపు, పి ఎఫ్ బకాయిల చెల్లింపులు ఏజెన్సీస్ చెల్లించే నిధుల నుంచి నేరుగా జరపడం పై దృష్టి పెట్టడం జరుగుతుందని, రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.

గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తపట్నం ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు రెండు నెలల జీతం రూ.20 లక్షల చెక్కును కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ లలో కలిసి అందచేశారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ , మీ సమస్య పై పూర్తి అవగాహనా ఉందని తప్పనిసరి గా పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ విషయమై సానుకూలంగా , వ్యక్తిగతంగా స్పందించినట్లు తెలియ చేశారు. చిత్తశుద్ధి ఉండడం వల్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో రెండూ నెలల జీతం చెల్లించడం జరిగిందన్నారు. మీ సమస్య పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సానుకూలత వ్యక్తం కావడం, జీత భత్యాల చెల్లింపు కు అవసరమైన రూ.20 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా విధానం ఎటువంటి ఆటంకం ప్రజలకి త్రాగునీరు సరఫరా ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. త్వరలోనే మీకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా, పిఎఫ్ చెల్లింపు సమస్య కూడా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి ఏజెన్సీస్ కు చెల్లింపులు జరిగే సందర్భాల్లో పిఎఫ్ చెల్లింపు జరగడం పై నిర్దుష్టమైన నిర్ణయం ప్రభుత్వం ద్వారా తీసుకునే అవకాశం ఉందని, ఆమేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా చూడనున్నట్లు తెలియ చేశారు. వేసవి దృష్ట్యా ప్రజలకి నీటి సరఫరా విధానం లో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ సూపరిండెంట్ ఇంజనీరు బీ.వి.గిరి ., శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ ఉద్యోగ సంఘాల నాయకులు అధ్యక్షులు కట్టమూరి వీరబాబు, జనరల్ సెక్రటరీ ఉందుర్తి ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు,

## వందేళ్ళ చరిత్ర కలిగిన నూకాలమ్మ అమ్మవారు జాతర



**రాజవొమ్మంగి పెన్ పవర్ మార్చ్27**దరాజవొమ్మంగి గ్రామంలో వందేళ్ళ చరిత్ర కలిగిన నూకాలమ్మ అమ్మవారు జాతర రాజవొమ్మంగిలో ఘనంగా జరుపుటకు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని రాజవొమ్మంగి తెదేపా మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు శనివారం జాగరాలు మొదలుకొని ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర జరుగుతుంది, భక్తిశ్రద్ధలతో ప్రజలు అమ్మవారిని పూజిస్తారని పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మండలంలోని చుట్టుపక్క గ్రామ ప్రజలు నూకాలమ్మ వారిని దర్శించి కోరిన కోర్కెలు నెరవేర్చమని, వందేళ్ళ చరిత్ర కలిగిన దేవతని ప్రజలు కోరుకుంటారు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని తలచుకొని ఏ పని చేసిన అది నెరవేరుతుందని మండల ప్రజలు గట్టి నమ్మకం జాతరకు కుటుంబ సపరి వారి సమేతంగా పిల్లా పెద్దలతో వస్తారని,జాతర కన్నుల విందుగా జరుగుతుందని రకరకాల వేషధారణలతో నృత్యాలతో ప్రజల్లో ఆకట్టుకునే విధంగా ఈ జాతర జరుగుతుందని పెద్దిరాజు పేర్కొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఈతకోట జడ్పిటిసి ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించిన కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్




**రావులపాలెం పెన్ పవర్ మార్చి 27:**రావులపాలెం.పిల్లల పట్ల తల్లీ తండ్రులు శ్రద్ధ వహించి కంటికి రెప్పలా జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ అన్నారు. మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రావులపాలెం పోలీస్ వారి ఈతకోట గ్రామ పంచాయతీ వారి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లీ తండ్రులకు పలు విషయాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.

ఈ యొక్క సదస్సుకు కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు తల్లీ తండ్రులకు అవగాహనా కల్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ యాప్ల ఇన్ స్ట్రాగ్రామ్ ఆన్ లైన్లో మోసాలు చేస్తున్న అజ్ఞానవ్యక్తుల వలలో పడకండన్నారు. ఇదే పనిగా కొంతమంది వ్యక్తులు అమాయక ప్రజలను మభ్య పెట్టి మోసానికి పాల్పడుతున్నారన్నారు. మద్యం గంజాయి మత్తుకు బానిసలవున్నారని ఇటువంటి వ్యక్తులపై అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు .పిల్లలు బయటకు వెళ్లి ఏంచేస్తున్నారో తల్లీ తండ్రులు చూసుకుంటూ ఉండాలని కోరారు. సెల్ ఫోన్లు చెడు మార్గానికి కాకుండా మంచికి వినియోగించుకోవాలన్నారు విద్యార్థులు అటు మీ జీవితాలు బాగుండాలని కోరుకునే తల్లీ తండ్రుల మాటలను ఇటు భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయల మాటలను గౌరవించాలన్నారు. ఆన్ లైన్ గంజాయి క్రికెట్ బెట్టింగ్ ర్యాగింగ్ జూదం నేరాలు వంటి వాటికి దూరంగా ఉండాలని అవగాహనా కల్పించారు అటువంటి వాటికీ ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు మీ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన ర్యాగింగ్ చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందజేయలన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసుకోకుండా డ్రగ్స్ గంజాయిలాంటి వ్యసనాలకుబానిస కాకుండా దూరంగా ఉండాలన్నారు . చిన్న వయసులో వారికి మోటార్ బైకులు ఇవ్వరాదన్నారు .బండ్ల మీద ప్రయాణించేటప్పుడు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే పలు ప్రమాదాలు జరుగుతున్నారన్నారు .చూస్తుండగానే కుటుంబలో వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం చిన్నభిన్నమైయ్యిపోయి చాలా నష్టపోయిన కుటుంబాలను సందర్భాలను కళ్ల ముందర చూస్తున్నాంమని దీనిపై అవగాహన పెంచుకుని నడుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సిఐ. ఎమ్.శేఖర్ బాబు.ఎస్సై.యన్ రాము. గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మ. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి కృష్ణారెడ్డి.పాఠశాల చైర్మన్ పిప్పర రమేష్. గ్రామ పెద్దలు. మహిళలు తదితరులు.

# నేడు జగ్గంపేట మండల సర్వసభ్య సమావేశం

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 27:** జగ్గంపేట మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎంపీపీ అత్తులూరి నాగబాబు అధ్యక్షతన జరిగే సమావేశానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమాచారానికి హాజరు కావాలన్నారు. అలాగే మండల పరిషత్ సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

# మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 17:** కొత్తపేట నియోజకవర్గం లో ఉన్న గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని లక్ష్యంతో గురు వారం వాడపాలెం కార్యాలయం వద్ద మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.కొత్తపేట,రావులపాలెం,ఆత్రేయపురం,ఆలమూరు మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తి చేయాలని అలాగే గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి వాటిని అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సత్యానందరావు అధికారులను ఆదేశించారు.

# నవోదయ ఫలితాల్లో ఆక్స్ ఫర్డ్ విజయకేతనం

16 మంది విద్యార్థుల ఎంపిక




**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 27 :** జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షల్లో ఉత్తరకంచి ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారని యాజమాన్యం తెలిపారు. ప్రతి ఏడాది నవోదయ పరీక్ష ఫలితాల్లో కాకినాడ జిల్లాలో ఎక్కువమంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తూ ప్రథమ స్థానంలో ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థ నిలుస్తుందన్నారు. ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సాయి శ్రీ అర్హత సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు సాయిశ్రీని అభినందించారు. ఈ ఏడాది నవోదయ ఫలితాల ఫస్ట్ లిస్ట్ లో ఆక్స్ ఫర్డ్ కోచింగ్ సెంటర్ నుండి 16 మంది విద్యార్థులు సీట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. పాఠశాల కరెస్పాండెంట్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పింది చేస్తూ కృషి పట్టుదలతో చదివి నవోదయ సీటు సాధించిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. ప్రతి ఏడాది కాకినాడ జిల్లాలో అత్యధికంగా సీట్లు సాధిస్తున్నామని, ఈ ఏడాది కూడా 16 మంది విద్యార్థులు నవోదయ పాఠశాల ప్రవేశానికి అర్హత సాధించినట్లు తెలిపారు.

# మీ కష్టాల్లో తోడుగా... మీలో ఒకడిగా....ముదునూరి

– ధర్మవరం గ్రామంలో పలువురికి ఆర్థిక సాయం



**ప్రత్తిపాడు, పెన్ పవర్ మార్చి 27 :** మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన గొర్ల సుబ్బారావు కుమారుడు సత్తిబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రతిపాడు నియోజకవర్గం వైసీపీ నాయకులు ముదునూరు మురళి కృష్ణంరాజు. ఈ సందర్భంగా వారికి 5 వేల ఆర్థిక సాయం చేసి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు , జువ్వల దొరబాబు , పోకనాటి వెంకటేశ్వరరావు, దోమలంక బాబ్జి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ కు సాగిరాజు మెమోరియల్ ఫౌండేషన్ జెరాక్స్ మిషన్ బహుకరణ



**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 27:** మండలంలోని గజ్జనపూడికి చెందిన సాగిరాజు అచ్యుత రామరాజు, అచ్చుతాయమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా జెరాక్స్ మిషన్ ను ప్రత్తిపాడు ఎస్సై ఎస్. లక్ష్మి కాంతం కు దాట్ల ప్రసాదరాజు, దాకారపు కృష్ణ, గౌంప గంగరాజు, పంపన శ్రీనివాస్, సింగిడి అప్పలకొండ, నీలి రాజబాబు చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్బంగా ఎస్ ఐ లక్ష్మికాంతం వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు జెరాక్స్ మిషన్ అవసరమని గుర్తించి అందించిన సాగిరాజు అచ్యుతరామరాజు, అచ్చుతాయమ్మ మెమోరియల్ ఫౌండేషన్, ఇతర సభ్యులకు పోలీస్ స్టేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీలు శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేసిన డైరెక్టర్ ఆఫ్ ఎన్ ఫోర్స్మెంట్...






**– నవోదయం 2.0 పై జిల్లా ఎక్సైజ్ అధికారులతో సమీక్ష**

**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 27:** ప్రతిపాడు ఎక్సైజ్ స్టేషన్ ను రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ గురువారం తనిఖీ చేశారు. అనంతరం జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులతో నవోదయ 2.0 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాటు సారా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలు, గ్రామాల్లో నాటు సారా ను ఏ విధంగా అరికట్టాలి అనే విషయాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జయ మౌనిక, కాకినాడలో ఉన్న అన్ని ఎక్సైజ్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# నవోదయ పరీక్షల్లో ప్రతిభ చాటిన శ్రీ భారతి విద్యాసంస్థల విద్యార్థులు...

- ఐశ్వర్య, గాయత్రి లను అభినందించిన కరస్పాండెంట్ వీరబాబు





**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 27 :** కాకినాడ జిల్లా పెద్దాపురం జవహర్ నవోదయలో మొదటి విడతలో 6వ తరగతి ప్రవేశానికి జరిగిన పరీక్షల్లో శ్రీ భారతి విద్యాసంస్థల కు చెందిన తుమ్మల ఐశ్వర్య, నరవ గాయత్రి ఎంపికైనట్లు కోచింగ్ సెంటర్ కరెస్పాండంట్ సుంకర వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా సుంకర వీరబాబు మాట్లాడుతూ విద్య పట్ల అంకితభావంతో కష్టపడి చదివి నవోదయ సీట్లు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చం అందచేసి అభినందించారు. క్రమశిక్షణతో మెలుగుతూ తల్లితండ్రులకు మంచి పేరు తీసికురావాలని భవిష్యత్తులో ఉత్తమ ప్రతిభను కనబరిచి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ లో చలివేంద్రం ప్రారంభించిన జ్యోతుల



**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 27:** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, జగ్గంపేట గ్రామపంచాయతీ సంయుక్తంగా మజ్జిగ, చల్లని మంచినీళ్ల చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం ఈ చలివేంద్రాన్ని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ ప్రారంభించారు. విద్యార్థులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ వేసవికాలం రావడం ఎండ తీవ్రత పెరగడంతో ప్రతి ఒక్కరికి మజ్జిగ, మంచినీళ్లు అందజేయాలని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చలివేంద్ర ఏర్పాటు చేయడం దీనికి జగ్గంపేట గ్రామపంచాయతీ సహాయ సహకారాల అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈఓఆర్డి భాస్కరరావు, జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ శివ, బచ్చల సుధీర్, వేములకొండ జోగారావు, బదిరెడ్డి బాబి, కోడూరి సత్యనారాయణ, సందక శంకర్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభ చొరవతో నియోజకవర్గంలో 15.83 కోట్ల రూపాయలతో రహదారుల అభివృద్ధి.... మండల తెదేపా నాయకులు

**ప్రత్తిపాడు, పెన్ పవర్ మార్చి 27 :** నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే సత్యప్రభ పని చేస్తున్నారని ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి శ్రేణులు మీడియాతో అన్నారు. ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు అమరాది వెంకట్రావు, మండల ప్రధాన కార్యదర్శి జంకల ఫకీర్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చొరవతో గ్రామంలో ఉన్న రోడ్ల అభివృద్ధికి 15.83 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గానికి భారీగా నిధులు కేటాయించి అభివృద్ధికి దోహదపడుతున్నారన్నారు. ఎమ్మెల్యే సత్యప్రభ కృషితో మునుపెన్నడు లేనివిధంగా నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొమ్ముల కన్నబాబు, మంతెన వెంకటరమణ, లొండ లోవరాజు, దాకారపు కృష్ణ, పల్లా గోపి తదితరులు పాల్గొన్నారు.



## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవులకు తీరని లోటు...



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చ్ 27**: పట్టణంలో బెరాకా ప్రార్థన మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక బర్నబాస్ వృద్ధాశ్రమ ప్రాంగణంలో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మీడియా సమావేశంలో పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కే.పాల్ ప్రసాద్, కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవులకు తీరని లోటని,ఆయన మృతి క్రైస్తవ సోదరులందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.ప్రవీణ్ పగడాల మృతి పై ప్రభుత్వం పూర్తి విచారణ జరిపి నిజ నిర్ధారణ చేయాలని ప్రభుత్వాన్నికోరుతున్నామన్నారు. పాస్టర్లు అంటే ప్రార్థన చేసి మంచి కోరుతాం కానీ ఎవరికి చెడు చేయమని ఆయన అన్నారు.సోషల్ మీడియాలో క్రైస్తవులపై అనేక రకాలుగా పోస్టులు పెడుతున్నారని దానిపై ప్రభుత్వం దృష్టి సారించి పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు జాన్ విల్సన్ బాబు, ఫౌండర్ ఎస్. ఎలైజా,ఉపాధ్యక్షులు ఏబీవీ ప్రసాద్,కార్యదర్శి సంపత్ ప్రభుదాస్,ట్రెజరర్ వాసా సామ్యేల్,పల్లి నెల్సన్, శామ్యూల్,జాన్ విల్సన్,కె.మణీ కుమార్,బి. సునీత పాల్,వి.సురేష్,వాసా లాజర్ బాబు,పొతల రమేష్,గంటా రాజు, కే సమర్పణ రావు,వి.బార్న బాస్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భద్రవరంలో విశిష్ట రైతు గుర్తింపు పై సమీక్ష సమావేశం.





**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చి 27**: మండల పరిధిలోని భద్రవరం గ్రామంలో విశిష్ట రైతు గుర్తింపు సమీక్షా సమావేశం గురువారం నిర్వహించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిణి బి జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆమె రైతులను, కౌలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ విశిష్ట రైతు గుర్తింపు సమీక్షలో భాగంగా మండలంలో ఇప్పటికే ఐదువేల మంది రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య అనేది రిజిస్టర్ చేయడం జరిగిందని,భద్రవరం రైతులు 200 మంది ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు.పెండింగ్ ఉన్న రైతులు పేర్లు లిస్టులో చదివి వినిపించారు.విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారానే పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ,ఇన్సూరెన్స్,పంట నష్టం, ధాన్యం కొనుగోలు వంటివి జరుగుతాయని రైతులకు తెలియజేశారు. పొలం ఉండి గ్రామంలో లేని రైతులకు ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ చేస్తామని ఈ విషయం తమ బంధువులకు తెలియజేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వేసవిలో విత్తుకునే అపరాల విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు సర్పంచ్ కూనపు రెడ్డి సుబ్బారావు,గ్రామ నాయకులు జిగటాపు సూరిబాబు,వీఆర్వో బాలరాజు, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సత్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ సింహాద్రి,బందెలబాబ్జి,ఏనుగంటి అప్పారావు,రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరం గ్రామ ఉపసర్పంచ్ గా లంక ప్రసన్న



**గోకవరం, పెన్ పవర్, మార్చి 27** : మండలంలోని మల్లవరం గ్రామ ఉపసర్పంచ్ గా లంక ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపీడీవో ఏ గోవిందు ఓ ప్రకటనలో తెలిపారు. ఉప సర్పంచ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడ్డ ఉప సర్పంచ్ స్థానానికి గురువారం ఎన్నిక జరిగినది. గ్రామ పంచాయతీలోని 14 వార్డు మెంబర్లకు గాను 9 వార్డు మెంబర్లు సర్పంచ్ ఎన్నిక ప్రక్రియలో పాల్గొని ఆరో వార్డు మెంబర్ అయిన లంక ప్రసన్నను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు ఈవో (పీఆర్ అండ్ ఆర్డీ) ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఏవి గోవిందు ఎస్సై వివిఎస్వి పవన్ కుమార్ ఇతర సిబ్బంది ఉన్నారు.

## మైనర్ బాలిక ఆచూకీ ఛేదించిన పోలీసులు

- తల్లిదండ్రులకు అప్పగించిన ఆత్రేయపురం పోలీసులు.




**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 27:** ర్యాలి గ్రామానికి చెందిన మైనర్ బాలిక బుధవారం ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లి పోయినది. తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురై బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా. ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము కేసు నమోదు చేసి దర్యాప్తు పై కోనసీమ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము కలసి టీంను ఏర్పాటు చేసి, బాలికను పట్టుకొని, ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్ రాము సమక్షంలో తల్లిదండ్రులకు బాలికలు అప్పగించారు. తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఒక్క ఎంపిటిసి లేకపోయినా "బిక్కవోలు" ఎమ్ పిపి పీఠం బిజెపి వశమైంది...





- ఆయన గెలిస్తే నేను రాజీనామా అన్నమాటకు ఎన్నిక అనివార్యం.
- ఎమ్మెల్యే ఎత్తులకు బొక్క బోర్ల పడ్డ వైసిపి...

**అనపర్తి,పెన్ పవర్, మార్చి 27** :ఆ మండల పరిషత్ పరిధిలో ఒక్క ఎంపిటిసి లేకపోయినా మండల పీఠాన్ని చేక్కించుకుని తన రాజకీయ ఎత్తుగడలతో మండల పరిషత్ అద్యక్ష స్థానాన్ని బిజెపికి అందించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి. ఇదిరా రాజకీయం" అంటే

అని ప్రత్యర్థి పార్టీ గుండెల్లో గునపమై గుచ్చుకున్నాడు. రామకృష్ణా రెడ్డి రాజకీయాన్ని అడ్డుకోలేమని తెలిసి కూడా ఏదో ఒక ప్రయత్నం చేసి అధికార పార్టీకి, అధికారులకు అడ్డంగా దొరికిపోయి బొక్క బోర్లు పడి ఎన్నికకు హాజరు కాకుండా పలాయనం చిత్తగించారు. గత 9 నెలల వరకు బిక్కవోలు మండలాన్ని కంటి చూపుతో నడుపుతూ అధికారాన్ని అనుభవించిన అప్పటి మండల పరిషత్ అధ్యక్షురాలు కొవ్వూరి జ్యోతిర్మయి సత్తిబాబులు గడచిన సార్వత్రిక ఎన్నికలలో ఆమె మాట్లాడుతూ ఆయన గెలిస్తే ( నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ) తాను రాజీనామాకు సిద్ధమంటూ ప్రకటనతో బిక్కవోలు మండల పరిషత్ పీఠానికి ఎన్నిక అనివార్యమైంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో రామకృష్ణారెడ్డి 20వేల పైచిలుక మెజారిటీతో నెగ్గి అప్పటివరకు అధికార పార్టీగా నేతలుగా భారీ రాజకీయాలు నెరిపిన వారి గుండెల్లో గుబులు రేపాడు. తమ రాజకీయాలు ఇక సాగవని తలచిన నా కుటుంబం భార్య జ్యోతిర్మయి తో రాజీనామా చేయించి మాకెందుకు ఈ రాజకీయాలంటూ దూరంగా తప్పుకున్నారు. అధికార పార్టీ కార్యక్రమాలకు దేనికి హాజరు కాకుండా ఈ తొమ్మిది నెలల నుంచి ఏమి జరుగుతున్న పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. ఖాళీ అయిన అధ్యక్ష పీఠాన్ని పూరించడం కోసం ప్రభుత్వం ఈనెల 27వ తేదీన ఎన్నికలు నిర్వహించాలంటూ అధికారులకు ఆదేశాలిచ్చింది. దీంతో కూటమి ప్రభుత్వం నేతగా ఉన్న బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వేసి చూసే ధోరణిలో ఉండగా మండలంలోని వైసిపి నేతలు కొద్దిమంది నైరస్యంలో ఉన్న తమ పార్టీ తమను పట్టించుకోవడం లేదంటూ ఎంపీపీ ఎన్నికలలో అధికార పార్టీకి మద్దతు పలుకుతామంటూ ఆయా గ్రామాల ప్రధాన నాయకులతో రామకృష్ణారెడ్డి తో మంతనాలు జరిపి చర్చలు నిర్వహించిన పదిమంది ఎంపీటీసీలు రామకృష్ణారెడ్డి పంచన చేరారు. అవసరమైతే మండల పీఠాన్ని దక్కించుకోవచ్చు అన్న ధీమాతో రామకృష్ణారెడ్డి తనదైన శైలిలో రాజకీయం నెరిపారు. రామకృష్ణారెడ్డి రాజకీయాన్ని అడ్డుకోవాలని వైసిపి అధిష్టానం ఆలోచనతో ఎంపీటీసీలకు ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డులను

కొంకుదురు ఎంపీటీసీని ఉపయోగించి సంబంధిత 20 మంది గుర్తింపు కార్డులను మొత్తం హస్త గతం చేసుకునేలా పథకాన్ని రచించిన వైసిపి ఎన్నిక రోజు దానిని అమలు చేయాలనే ఆలోచనతో ముందుకెళ్లారు. మాట్లాడి ఆ ఎంపీటీసీ చేజిక్కించుకున్నారు. విషయాన్ని తెలుసుకున్న రామకృష్ణారెడ్డి అప్పటికే తమ శిబిరంలో ఉన్న ఒక ఎంపీటీసీని తన గుర్తింపు కార్డును కొంకుదురు ఎంపీటీసీ తీసుకుపోయినట్లుగా అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆ మండల పరిషత్ అధికారి ఒక్కసారిగా కంగారుపడి ఎమ్మెల్యే కాళ్ల వేళ్లపడ్డారని తెలిసింది. గుర్తింపు కార్డులను గంపగుత్తగా తీసుకువెళ్లిన ఆ వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎంపీటీసీలు న్యాయం చేయాలని లేదా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అధికారులను హెచ్చరించారు. పరిస్థితి చేయి దాటి పోతుంది అన్న ఆందోళనతో వైసిపి నాయకులతో అధికారులు చర్చలు నడిపి కార్డులను తీసుకువెళ్లిన ఆ ఎంపీటీసీ తో కార్డులను వెనక్కి రప్పించి సభ్యులు అందించే కార్యక్రమం చేపట్టారు. కార్డులను తీసుకువెళ్లిన వ్యక్తిపై కేసు పెట్టాలంటూ రామకృష్ణారెడ్డి అధికారులపై ఒత్తిడి తేవడంతో కార్డులు పట్టికెళ్ళిన కొంకుదురు ఎంపిటిసి రామకృష్ణారెడ్డి టచ్ లోకి వచ్చి తాను చేసిన పని తప్పేనని, అందుకు ప్రత్యామ్నాయంగా తను ఓటింగ్ లో పాల్గొననని కేసు నుంచి తనను బయటపడేయాలంటూ వేడుకున్నట్లు తెలిసింది. నీతో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శాంతించి ఎన్నికల ప్రక్రియలు ఆయన నేరుగా పాల్గొన్నారు.



మండలంలోని 20 ఎంపీటీసీలు వైయస్సార్ పార్టీ సభ్యులుగా ఉన్నారు. ఎమ్మెల్యే ఎన్నికలు అయినప్పటి నుంచి ఒక్కరొక్కరు గా పదిమంది బిజెపి తీర్థం పుచ్చుకోవడంతో రామకృష్ణారెడ్డి వర్గం 10 మందికి చేరింది. ఎంపీపీ ఎన్నిక ముందు వీరందరికీ బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కీ నాగేంద్ర ను తీసుకొచ్చి వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానం పలికారు. తరువాత మండల పరిషత్ సభ్యులను తోడుకొని వెళ్లారు. ఎన్నికల అధికారి అచ్యుత రామారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్ష ఎన్నికను నిర్వహించారు. పదిమంది సభ్యులు హాజరు కావడంతో ఎన్నిక నిర్వహించడానికి సాంకేతిక అవాంతరం లేదని అధికారులు నిర్ణయం తీసుకొని నామినేషన్ ప్రక్రియను ప్రారంభించారు. మండలంలోని తోసిపూడి గ్రామానికి చెందిన తేతలి సుమ అధ్యక్ష పీఠానికి నామినేషన్ వేస్తారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం వరకు వేచి చూసిన మరో నామినేషన్ రాకపోవడంతో తేతలి సుమను అధ్యక్షురాలిగా ఎన్నికల అధికారి అచ్యుత రామారెడ్డి ప్రకటించడం అనంతరం ప్రమాణస్వీకారం చేయటం వెంట వెంటనే జరిగిపోయాయి. అప్పటికే ఎన్నికల హాల్లో ఉన్న రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ దేశం పార్టీ ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి లు బిక్కవోలు మండలం కూటమి నాయకులు అధ్యక్ష పీఠాన్ని అలంకరించిన సుమను పుష్పగుచ్ఛలతో అభినందించారు. బిజెపి ఎమ్మెల్యేగా ఉన్న రామకృష్ణారెడ్డి రాష్ట్ర బిజెపికి ఈ మండల పరిషత్ అధ్యక్ష పీఠాన్ని కానుక గా ఇచ్చారు. రాష్ట్ర బిజెపి చరిత్రలో మొట్టమొదటి మండల పరిషత్ పీఠం బిక్కవోలు కావడం విశేషం.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలి....





ప్రత్తిపాడు వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

– ఏలూరులో భూపాదలమ్మను దర్శించుకున్న ముద్రగడ

**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 27:** సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు తెలిపారు. ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామంలో భూ పాదాలమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా పాదాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గిరిబాబు ప్రారంభించారు. గిరిబాబు మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్నదానం మిన్నా అని గ్రామాల్లో ప్రజల సహకారంతో ఇటువంటి అన్నదాన కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రత్తిపాడు మండలానికి చెందిన బీసీ నాయకులు గిరిబాబును కలిశారు. గిరిబాబు మాట్లాడుతూ మీరందరూ నా రాజకీయ ప్రస్థానానికి



సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్ల క్రాంతి సుధాకర్, జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, దొరబాబు, కొట్టేటి రాయుడు, కొయ్య శ్రీను, రామిశెట్టి నాని తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి



**టి నరసాపురం పెన్ పవర్,మార్చి 27 :** కౌలు రైతు చెన్నారావు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముత్యాలం పేటలో ఇటీవల కౌలు వ్యవసాయం చేసి అప్పులపాలై చేసిన అప్పులు తీర్చలేక పురుగుల మందు త్రాగి ఆత్మ హత్య చేసుకున్న గుర్రం చెన్నారావు కుటుంబ సభ్యులను గురువారం ఓదార్చి,ధైర్యం చెప్పి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావు కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు ఎక్స్ గ్రేషియ ప్రకటించాలని, వ్యవసాయ అప్పులన్నీ రద్దు చేయాలని, అప్పుల వేధింపుదారులపై చర్యలు చేపట్టాలని, తక్షణమే ప్రభుత్వం 3 సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలని, చెన్నారావు ఇద్దరు పిల్లలను గురుకుల పాఠశాలలో చేర్పించి ఉన్నత విద్య వరకు చదివించాలని, చెన్నా రావు భార్య ప్రభావతి కి వితంతువు పించను ఇచ్చి జీవనోపాధి కల్పించడానికి చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లారి సోమశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గుర్వయ్య, సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్లు బి ఎన్ సాగర్, టి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి పై సమగ్ర న్యాయ విచారణ చెయ్యాలి




**టి. నరసాపురం,పెన్ పవర్, మార్చి 27 :**
క్రైస్తవ మత ప్రబోధకుడు ప్రవీణ్ పగడాల మృతి పట్ల సమగ్ర దర్యాప్తు చెయ్యాలని ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని మండల ఫైర్ ప్రెయర్ టీం అధ్యక్షులు జి. జ్ఞాన్ రాజు, అధ్యక్షులు కె నిరీక్షణరావు, సిహెచ్ హోషేయ లు డిమాండ్ చేశారు. మండలంలోని మర్రిగూడెంలో గురువారం ప్రవీణ్ పగడాల మృతి కి న్యాయం చేయాలని కోరుతూ పాస్టర్లు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు. అనంతరం విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మత ప్రబోధకుడు, క్రైస్తవ సమాజం కోసం పోరాడుతున్న,యోధుడు మానవతావాది గా క్రైస్తవ చానెల్స్ లో డిబేట్ లో మంచి వక్త గా మాట్లాడుతున్న ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. విజయవాడ నుండి రాజమండ్రికి బుల్లెట్ బండి పై వెళుతుండగా ప్రమాదానికి గురై హైవె పక్కన మృతి చెందినట్లు చెబుతున్నారు కానీ ఆయన మృతి వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని ఆయనది ముమ్మాటికీ హత్యేనని ఆరోపించారు. ఆయన మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రవీణ్ పగడాల మృతి సంఘటనపై కూటమి ప్రభుత్వం సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని పోలీసులు అధికారులు సమగ్ర దర్యాప్తు చెయ్యాలని కోరారు. క్రైస్తవ సేవకులు, సంఘాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ టీం కార్యదర్శి వై. పాల్ చిన్నారావు, టి. ప్రసన్నకుమార్, జకరయ్య , చార్లెస్, జోయల్, జోషప్, తీతు, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగాఉప సర్పంచ్ లఎన్నిక సింహాద్రి రావు

గోపాలపురం,పెన్ పవర్, మార్చి 27. మండలంలోని మూడు గ్రామపంచాయతీలో ఖాళీ అయిన ఉపసర్పంచ్ పదవులకు గురువారం ఎన్నిక నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి ఎస్ ఎస్ సింహాద్రి రావు విలేకరులకు తెలిపారు. గోపాలపురం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా వింత అమర ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు అన్నారు. మొత్తం 16 వార్డు సభ్యులు కాను 14 మంది వార్డు సభ్యులు, సర్పంచ్ ఎన్నికలకు హాజరయ్యారన్నారు. ఏడో వార్డు సభ్యులు ప్రసాద్ రెడ్డి ని ఎన్నుకున్నారన్నారు. అలాగే వెంకటాయపాలెం 12 వార్డులకుకు ఆరుగురు సభ్యులు హాజరయ్యారని ఉపసర్పంచ్గా రెండవ వార్డ్ సభ్యులు వడ్లమూడి రాజేంద్రప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. కొవ్వూరుపాడు గ్రామపంచాయతీలో 10 వార్డులకు గాను 9 మంది సభ్యులు హాజరై హీరో వార్డు సభ్యులైన జి నాగమణిని ఉప సర్పంచ్ గా ఎంచుకున్నట్లు సింహాద్రి రావు తెలిపారు. వీరికి ధ్రువీకరణ పత్రాలను అందజేయడం జరిగింది అన్నారు.



## సిహెచ్సిలో బ్లడ్ డొనేషన్ క్యాంప్



వై రామవరం,పెన్ పవర్ మార్చి 27 : వై. రామవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ తెలిపారు.

బ్లడ్ డొనేషన్ క్యాంపులో సి ఆర్ పి ఎఫ్ జవానులు, వైద్య సిబ్బంది, వై రామవరం ఎస్సై, ఇతరులు కలిపి 20 మంది పాల్గొన్నారు అని తెలిపారు.

## ఎమ్మెల్యే మద్దిపాటి పీఏ గా లక్ పతి



గోపాలపురం, పెన్ పవర్, మార్చి 27. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు పర్సనల్ అసిస్టెంట్ గా లక్ పతిను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యే ఎన్నికల జరిగి దాదాపు సంవత్సరం కావస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు పిఏ లను ఏర్పాటు చేయలేదు. దీనితో మద్దిపాటి పీఏగా గెజిటెడ్ ర్యాంక్ ఉన్న ఉద్యానవన శాఖ అధికారి లక్ పతిని ప్రభుత్వం నియమించారు. ఇకనుండి ఆయన ఎమ్మెల్యే కు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాల ఏర్పాటు, పర్యవేక్షించడం వంటివి పి ఏ హోదాలో చేపట్టనున్నారు. ఇప్పటికే ఆయన ఎమ్మెల్యే మద్దిపాటిని కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు.ం

## శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.





కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి 27: మండల కేంద్రమైన కిర్లంపూడి శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వార్షికోత్సవంలో భాగంగా స్థానిక సత్యసాయి సేవా సమితి మండపంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి, రాజమండ్రి పరమహంస యోగానంద కంటి హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో కిర్లంపూడి,చిల్లంగి, జగపతినగరం గ్రామాలకు చెందిన వారు ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కాకినాడ జోన్ ఇంచార్జ్ బద్రి నారాయణ, కన్వీనర్ బి శ్రీను మాట్లాడుతూ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు, కళ్ళజోళ్ళు ఇవ్వడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం ఏడుగురు కంటి రోగులను ఎంపిక చేయడం జరిగిందని, అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కేటరాక్ట్ ఆపరేషన్ రోగులకు స్వామివారి ప్రసాదం ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు, పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

## సేవకు మారుపేరు మెగా కుటుంబం. సువర్ణ రాజు





గోపాలపురం, పెన్ పవర్, మార్చి 27. ప్రముఖ కథానాయకుడు రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. గోపాలపురం దేవరపల్లి మండల మధ్య గొల్లగూడెం గ్రామ శివారులో ఉన్న భారతీ వికలాంగుల ఆశ్రమంలో ఈ వేడుకలు జరగడం విశేషం. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చిరంజీవి యూత్ అసోసియేషన్, జిల్లా చిరంజీవి యూత్ అసోసియేషన్, నియోజకవర్గజనసేన పార్టీ నాయకులు కొలారి సత్తిబాబు, రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పుట్టినరోజు వేడుకలకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు హాజరయ్యారు. ముందుగా వికలాంగులు, వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారికి ఆహారాన్ని దగ్గరుండి వడ్డించారు. అనంతరం కార్యక్రమాలు ఉద్దేశించి సువర్ణ రాజు మాట్లాడుతూ ప్రముఖ కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ముద్దుల తనయుడు స్టార్ హీరో రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు గోపాలపురం నియోజకవర్గంలో ఇంత ఘనంగా జరపడం ఆనందదాయకం అన్నారు. రామ్ చరణ్ తన బాబాయ్ పవన్ కళ్యాణ్ లక్షణాలు పుణికి పుచ్చుకున్నాడన్నారు. ఉపాసన రామ్ చరణ్ దంపతులు ఎంతో సేవాగుణం కలిగి ఉంటారన్నారు. విపత్తులు సంభవించినప్పుడు మరేదైనా ఆపద వచ్చినప్పుడు మీరు స్పందించి ఎంతో ఔదార్యంతో సహాయం చేయడం లో వీరికి వారే ఎవరూ రారన్నారు. మితభాషి సేవ తత్పరత కలిగిన రామ్ చరణ్ మరిన్ని పుట్టినరోజు వేడుకలు చేసుకుని మరింత మందికి సహాయపడాలని కోరారు. సత్తిబాబు, రుద్ర శ్రీనివాస్లు మాట్లాడుతూ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు నాలుగు గోడల మధ్య కాకుండా పెద్ద వయస్సు, మనసు ఉన్న మనుష్యుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సేవ అనే పదానికి అర్థం చెప్పింది మెగా కుటుంబమేనన్నారు. ఎదుటివారి నుండి ఏమీ ఆశించకుండా సేవ చేయడం వీరికే సొంతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఎంట్రపాటి రాజు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి నాగరాజు, నియోజకవర్గం జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు చోడిసాని బాపిరాజు, పోల్నాటి రాజేంద్ర, గుడిసె శివకృష్ణ, పోసిన గణపతి, మద్దాల కాశీ విశ్వనాథ సనారి, చిట్టిబాబు, గంట్రోతు ఉమామహేశ్వరరావు, వీర మహిళలు తలారి సౌజన్య, కవల సీతారత్నం కుమారి, జనసేన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలిండర్ల ను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

వై రామవరం,పెన్ పవర్, మార్చి 27: వై.రామవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఉన్న ఆక్సిజన్ సిలిండర్ల యొక్క పనితీరును ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. విజయలక్ష్మి గురువారం తనిఖీ చేశారు.

ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలిండర్ ల వ్యవస్థకు సంబంధించి ప్రభుత్వం అందించిన ఎక్విప్మెంట్ పనితీరును పరిశీలించారు. ప్రసూతి, ఎమర్జెన్సీ, పిల్లల వార్డులలో ఆక్సిజన్ అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో పలు సమస్యలను నమోదు చేసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తామని విజయలక్ష్మి తెలిపారు. ఆమె వెంట డాక్టర్ రాహుల్, సిబ్బంది ఉన్నారు.



## ఐక్యత కు ఇఫ్తార్ విందు లు నిదర్శనం.

## మండపేట లో ఇఫ్తార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ.



మండపేట. పెన్ పవర్.మార్చ్ 27:హిందు ముస్లిం క్రైస్తవుల ఐక్యత కు ఇఫ్తార్ విందులు నిదర్శనంగా నిలుస్తాయని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు.మండపేట జామియా మస్జిద్ లో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనాఫీ అహలే సున్నత్ వల్ జమాత్ జామియా మసీదు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎండి అతవుర్ రెహమాన్, ఎండి కరీముల్లా షా ఖాదరి లు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను సత్కరించారు. ముస్లిం లందరితో కలిసి ఆయన విందు ఆరగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపేట లో దశాబ్దాలు గా హిందూ ముస్లిం క్రైస్తవుల ఐక్యత వుందన్నారు. అందరూ కలిసి మెలిసి జీవిస్తున్నారని పేర్కొన్నారు. పవిత్ర రమజాన్ మాసం మరో మూడు రోజుల్లో పూర్తి అవుతుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులకు తన తరపున రమజాన్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి , పాలచర్ల శిరీష్, కొవ్వాడ అప్పన్న బాబు, శెట్టి రవి కుమార్, ఎండి కరీం , ఎండి గాయసుద్దీన్, సయ్యద్ అలీషా గాంధీ, ఎండి అర్షి, ముస్లిం లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాయం తో ఆర్థికంగా ఎదగాలి.

మండపేట. పెన్ పవర్.మార్చి 27:ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సాయం తో వ్యాపార లను ఆరంభించి ఆర్థికంగా ఎదగాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే వేగుళ్ళ గురువారం సెర్ప్ ఉన్నతి చెక్కులు పంపిణీ చేశారు.ప్రధానమంత్రి అనుసూచిత్ జాతియ అభ్యుదయ యోజన ద్వారా సెర్ప్ ఉన్నతి పథకంలో వివిధ వ్యాపారాలు చేసుకొను నిమిత్తం ముగ్గురు ఎస్.సి మహిళలకు చెక్కులు మంజూరు అయ్యాయి. రూ.3,00,000/-లు చెక్కులను మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు లబ్ధిదారులు కు అందజేశారు. పంతాడి కుమారి, పెండె స్వరూప, యాళ్ళ లక్ష్మి లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన డ్వాక్రా గ్రూపులు నేడు విశిష్ట ఫలితాలను ఇవ్వడంతో పాటు మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు దోహదపడిందని తెలిపారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్ది, మహిళలను అన్ని రంగాల్లో భాగస్వాములను చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ళ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుత్సల శ్రీనివాస్, కపిలేశ్వరపురం సర్పంచ్ సాక శ్రీనివాస్, జుత్తుగ శ్రీనివాస్, డ్వాక్రా సి.సి కృష్ణవేణి, తదితర్లు పాల్గొన్నారు.



## జిఆర్ఎస్పి ఫ్యామిలీ హెల్త్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక...

- నూతన అధ్యక్షుడిగా ద్వారంపూడి భాస్కర్ రెడ్డి...





అనపర్తి పెన్ పవర్ మార్చి 27 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా కేవలం సభ్యుల నిధులతోనే నిర్వహించబడుతున్న కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ లోగల జిఆర్ఎస్పి ది ఫ్యామిలీ హెల్త్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం రాత్రి ఎన్నుకున్నారు. మండల డిప్యూటీ తహసిల్దార్ జె గోవింద్ ప్రధాన ఎన్నికల అధికారిగా, ప్రముఖ న్యాయవాది మండ రాజారెడ్డి ఎన్నికల పర్యవేక్షకునిగా ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో గొల్లల మామిడాడ గ్రామానికి చెందిన ద్వారంపూడి భాస్కర రెడ్డి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈయన గతంలో లైయన్స్ క్లబ్ అధ్యక్షునిగా పనిచేసి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. అధ్యక్షుని ఎన్నిక అనంతరం ఎన్నికల పర్యవేక్షకునిగా ఉన్న మండ రాజారెడ్డి క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. కార్యదర్శిగా పప్పు శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యక్షులుగా పడాల సత్యనారాయణ రెడ్డి (పిఎస్ఆర్), నల్లమిల్లి భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ గా ద్వారంపూడి బంగారెడ్డి, జాయింట్ సెక్రటరీగా ద్వారంపూడి సోమిరెడ్డి, జాయింట్ ట్రెజరర్ గా ద్వారంపూడి శ్రీనివాస్ రెడ్డి, ద్వారంపూడి వెంకట కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పప్పు చిన్నారెడ్డి తో సహా మరో 10 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన అధ్యక్షునిగా ఎన్నిక కాబడ్డ ద్వారంపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి తన వంతు సాయం అందిస్తానని క్లబ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సత్తి భగవాన్ రెడ్డి, మాజీ ఛాంబర్ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటరెడ్డి, క్లబ్ మాజీ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటరెడ్డి (చింతపండు),సబ్బెళ్ళ అప్పారెడ్డి(టీము),సబ్బెళ్ళ మోహన్ రెడ్డి, సబ్బెళ్ళ శివన్నారాయణ రెడ్డి, సబ్బెళ్ళ సూరన్న బాబు, కొవ్వూరి వెంకటరెడ్డి (చైతన్య), ద్వారంపూడి బ్రహ్మానంద రెడ్డి, ద్వారంపూడి జగదీశ్వర్ రెడ్డి, ప్రత్యూష మురళి తదితరులు పాల్గొన్నారు.

## చిల్లంగిలో చలివేంద్రం ప్రారంభం.



కిర్లంపూడి, పెన్ పవర్,మార్చి 27: కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సుందర విజయ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గురువారం చలివేంద్రం ప్రారంభించారు.మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని బాటసారులు సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోదే బుజ్జి, దాడి కాశీ,దిడ్డి చిట్టిబాబు, దిడ్డి గణపతి,దిడ్డి మురళీకృష్ణ వైదాన రవి, పులిబంటి బుజ్జి, కరణం వీరబాబు తదితరులు ఉన్నారు.

## టిడ్కో గృహాలకు త్రాగునీరు సరఫరా.

కౌన్సిల్ లో నిధులు మంజూరు..



మండపేట. పెన్ పవర్. మార్చ్ 27:

మండపేట లో టిడ్కో ఇళ్లలో నివాసముంటున్న ప్రజలకు పైపులైన్ల ద్వారా త్రాగునీరు అందిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. గురువారం ఆమె టిడ్కో గృహాల వద్ద పర్యటించారు. ఈ సందర్భంగా టిడ్కో గృహాలలో నివాసముంటున్న ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయనున్నట్లు ఆమె వివరించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టు గా 9 బ్లాకులలో ప్రతి ఫ్లోర్ కు పైపులైన్లు ద్వారా తాగునీరు అందించడానికి మున్సిపల్ సాధారణ నిధులు రూ 4.15లక్షల రూపాయలు కౌన్సిల్ లో మంజూరు చేశామని తెలియజేసారు. తరువాత అన్ని బ్లాకులకు త్రాగునీరు అందిస్తామన్నారు.అనంతరం టిడ్కో గృహాల వద్ద జెసిబి తో చేపట్టిన తుప్పల తొలగింపు పనులను ఆమె పరిశీలించారు.ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, ఏ.ఈ ఆంజనేయులు,టిడ్కో ఏ.ఈ వివేక్,సి.ఎల్.టి.సి బిందు,సచివాలయ సెక్రటరీలు, శానిటేషన్ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం తప్పనిసరి.సి ఐ సురేష్.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 27:**మోటర్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని మండపేట టౌన్ సిఐ దారం సురేష్ పేర్కొన్నారు.మండపేట పట్టణంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ క్రమంలో మండపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ దారం సురేష్ ఎస్ఐ జి చంటి లు ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేశారు. ఈ తనిఖీ చేసే క్రమంలో హెల్మెట్ ఉపయోగించని కొంతమంది వాహనదారులకు ఫైన్ విధించకుండా ఫైన్ చెల్లించే నగదుతో వారికి హెల్మెట్లు కొనిచ్చారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దారం సురేష్ మాట్లాడుతూ వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని పేర్కొన్నారు. హెల్మెట్ అనేది వారి కుటుంబానికి కూడా శ్రీరామరక్ష లాంటిదని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ఉపయోగిస్తే రోడ్డు ప్రమాదాల సంభవించే మరణాలు అరికట్టవచ్చని ఆయన అన్నారు.

## ఆరు నెలల్లోనే నూరు శాతం పట్టణ, రూరల్ ప్రాంతాల అభివృద్ధి.




**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చ్ 27:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల కాలంలోనే ఏలేశ్వరం మండలం పట్టణ రూరల్ ప్రాంతాలు నూరు శాతం అభివృద్ధి సాధించిందని మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) అన్నారు.
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్ని శాఖలను సమన్వయ పరుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో చాలా రోడ్లు గత కొన్ని సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోక అధ్వాన్నంగా తయారయ్యాయని,కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే సత్య ప్రభ చొరవతో రోడ్లకు మహర్దశ కలిగిందని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా బీటీ రోడ్లు,సీసీ రోడ్లకు 15.83 కోట్లు మంజూరు చేయడం జరిగిందనీ అందులో 2.67 కోట్లు ఏలేశ్వరం మండలానికి మంజూరు చేయించిన ఎమ్మెల్యే సత్య ప్రభకు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సూతి అప్పలరాజు(బూరయ్య),మాజీ జెడ్పీటీసీ జ్యోతుల పెదబాబు,ఎంపీటీసీ పసల సూరిబాబ,క్లస్టర్ ఇన్చార్జి ధనేకుల భద్రం,బసా ప్రసాద్,ఎస్.జి.వి సుబ్బరాజు, చిక్కాల లక్ష్మణరావు,కొప్పుల బాబ్జీ,పలివెల వెంకటేశ్వరరావు,నూకతాటి ఈశ్వరరావు,పలివెల శ్రీను,జిగటాపు సూరిబాబు,బుద్దా ఈశ్వరరావు,కర్రి సుబ్బారావు, పెంటకోట శ్రీధర్ , మండలంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ లు, టిడిపి నాయకులు, తెలుగు రైతు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీని సత్కరించిన నులుకుర్తి



**కాకినాడ. పెన్ పవర్ మార్చి 27 :**కాకినాడ రూరల్ ఎంపీపీని కూటమి ప్రభుత్వంలోని జనసేన చేజిక్కించుకోవడం హర్షణీయం అని మాజీ జెడ్పిటిసి సభ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీని, నూతనంగా ఎంపికైన ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మిని దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీపీగా నందిపాటి అనంతలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడం కూటమి ప్రభుత్వ విజయంగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని పార్టీలు ఐక్యంగా ఉన్నాయని తెలియజేసేందుకు ఈ విజయం దోహదం చేస్తుందని ఇందుకు
సహకరించిన జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీల నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలను కూటమి ప్రభుత్వం సొంతం చేసుకోబోతుందని ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నాయకత్వంలో రూరల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించండి - సురక్షితముగా ఇంటికి చేరండి





● సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 27 :**కాకినాడ ట్రాఫిక్-1 సిఐ ఎన్. రమేష్, 1 టౌన్ లా అండ్ ఆర్డర్ పి.ఎస్,సి.ఐ ఎం. నాగదుర్గారావు, ట్రాఫిక్ ఎస్సై లు బాలాజీ, పి. కిషోర్ కుమార్,సి.హెచ్ కిషోర్ కుమార్,వారి సిబ్బందితో కాకినాడ జగన్నాధపురం కోకిల సెంటర్ నందు మోటార్ సైకిల్స్ నడుపు వాహనదారులకు, పాద చారులకు , ఆటో డ్రైవర్ లకు ట్రాఫిక్ రూల్స్ పైన, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఈ కార్యక్రమంలో పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం జరిగింది. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ ధరించకపోవుట వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించడం వలన వారికే కాకుండా రోడ్ మీద ప్రయాణిస్తున్న వారికి కూడా ప్రమాదం జరగకుండా ఉంటుందని. ట్రిపుల్ రైడింగ్ బైక్ స్టంట్స్ చేయరాదని,మైనర్ లు డ్రైవింగ్ చేయరాదని
వాహనాలు అతివేగంగా నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి వివరించడం జరిగినది.సెల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని,కార్లు నడిపేవారు తప్పని సరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, తెలిపారు.ఆటో డ్రైవర్ లు పరిమితికి మించి స్కూల్ పిల్లలను, ప్రయాణికులను ఆటో లో తీసుకుని వెళ్ళరాదని ఇకపై ప్రతి స్కూల్స్,కాలేజీ లు,పబ్లిక్ మీటింగ్ లలో ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.అనంతరం హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్స్ పై వెళుతున్న వారిని ఆపి వారిని అభినందిస్తూ వారికి గులాబీలు ఆపిల్స్ ను బహుమతిగా ఇవ్వడం జరిగినది. ఎమ్మెల్యే కొండబాబు ట్రాఫిక్ పోలీస్ వారితో కలిసి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రలోభ పెట్టి విజయం సాధిస్తే అది విజయం కాదు



● కూటమి ప్రభుత్వం నియంతృత్వ ధోరణి ప్రజలు హర్షించరు
● రూరల్ జెడ్పిటిసి నురుకుర్తి రామకృష్ణ

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 27 :**రూరల్ మండలం 18 ఎంపీటీసీ స్థానాలు గాను వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన 15 మంది సభ్యులు ఉండగా జనసేన పార్టీ ఏ విధంగా ఎంపీపీ విజయం సాధిస్తుందని కేవలం తమ పార్టీ సభ్యులను భయపెట్టి, ప్రలోభాలకు గురిచేసి ఈ ఎన్నికల్లో ఎంపీపీగా విజయం సాధించామని చెప్పుకోవడం కూటమి ప్రభుత్వం నియంతృత్వ ధోరణికి అద్దం పడుతుందని రూరల్ మండలం జడ్పిటిసి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు నురుకుర్తి రామకృష్ణ( కిట్టు )ఎద్దేవా చేశారు. రూరల్ మండలం ఎంపీపీ ఎన్నిక అనంతరం స్థానిక మాజీ శాసనసభ్యులు లు కురసాల కన్నబాబు స్వగృహం వద్ద జడ్పిటిసి కిట్టు ,రూరల్ మండలం ఎంపిటిసి సభ్యులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో కాకినాడ రూరల్ మండలం 18 ఎంపీటీసీ స్థానాలు గాను వైసిపి పార్టీ 15 స్థానాలు గెలుచుకుందని జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం అప్పటి ఎంపీపీగా గోపిశెట్టి పద్మజ బాబ్జి ఎన్నికయ్యారని అనంతరం జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం గోపిశెట్టి పద్మజ బాబ్జి రాజీనామా చేశారని తరువాత పుల్ల కోటేశ్వరరావు ఎన్నిక కావలసి ఉందని అయితే తమలో ఉన్న సభ్యులను కూటమి ప్రభుత్వ నాయకులు భయభ్రాంతులకు గురిచేసి ప్రలోభాలకు గురి పెట్టి ఏడుగురు సభ్యులను వారి పార్టీలో చేర్చుకున్నారని ఇలా చేర్చుకుని నేడు ఎన్నిక నిర్వహించి ఎంపీపీ తాము విజయం సాధించామని చెప్పుకోవడం దారుణమన్నారు. ఈ అప్రజా స్వామిక ఎన్నికల్లో తమ 8 మంది సభ్యులు పాల్గొనకుండా వాకౌట్ చేయడం జరిగిందని మిగిలిన సభ్యులతో వారు ఎన్నిక నిర్వహించుకున్నారన్నారు. కాకినాడ రూరల్ మండలంలో ఇలాంటి సాంప్రదాయం ఇప్పటివరకు లేదని నేడు కూటమి ప్రభుత్వం సాంప్రదాయాలకు వ్యతిరేకంగా కేవలం రాజకీయ దురుద్దేశంతో ఇలా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గోపిశెట్టి పద్మజ బాబ్జి,ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా రక్తదానం



**కాకినాడ, పెన్ పవర్ మార్చి 27:**గ్లోబల్ స్టార్, హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ సిటీ చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రామ్ చరణ్ 40వ జన్మదిన సందర్భంగా గురువారం కాకినాడలోని రోటరీ బ్లడ్ బ్యాంకులో ఈ కార్యక్రమాన్ని ఫాన్స్ నగర అధ్యక్షుడు చింతకాయల చిన్ని ఆధ్వర్యంలో 35వ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులు పంచారు. ఇదే విధంగా కాకినాడ నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. భవిష్యత్తులో హీరో రామ్ చరణ్ పేరు మీదగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆంధ్ర, తెలంగాణలో ఇదే కార్యక్రమాలు తమ అభిమాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు చింతకాయల చిన్ని చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కామరాజు, అభిమానులు ఐ రవి, కోడి శ్రీను, సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, సాదే ఆనంద్, రౌతు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్ ఎంపీపీగా నందిపాటి అనంతలక్ష్మి



అభినందించిన ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 27 :**కాకినాడ రూరల్ మండలం ప్రజా పరిషత్ మండల అధ్యక్షురాలిగా నందిపాటి అనంతలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
గురువారం కాకినాడ రూరల్ మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో ఎన్నికల అధికారిగా డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఎండిఓ పి సతీష్ అధ్యక్షతన పండూరు ఎంపీటీసీ నందిపాటి వెంకట శ్రీను ,నేమం గ్రామం ఎంపీటీసీ గుత్తుల సత్తిబాబు ప్రతిపాదించగా పండూరు ఎంపిటిసి అనంతలక్ష్మిని ఏకగ్రీవంగా ఎంపీపీగా పదిమంది కోరం ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుక అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ కూటమి సభ్యులు కలిసి పనిచేసి మండల అభివృద్ధికి జనసేన పార్టీ ఎంపీటీసీని ఎన్నుకున్నందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలకు రాజకీయాలు అతీతంగా పనిచేసి మండల అభివృద్ధికి పాటుపడాలని జనసేన పార్టీకి పేరు



తీసుకురావాలని జనసేన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఈ గెలుపుని కానుకగా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎంపీపీ అనంతలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఘన విజయాన్ని చేకూర్చిన కూటమి సభ్యులకు ముఖ్యంగా జనసేన నాయకులకు తోటి ఎంపీటీసీలకు, నియోజకవర్గ ఎమ్మెల్యే పంతం నానాజీకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. అనంతరం వాహనంపై భారీ ఎత్తున ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వైకాపా కి చెందిన ఎనిమిది మంది ఎంపీటీసీలు రాకపోవడంతో పదిమంది జనసేన ఎంపీటీసీలు ఏకగ్రీవంగా ఎంపీపీగా నందిపాటి అనంతలక్ష్మిని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నందిపాటి త్రిమూర్తులు, ఈ ఓ పిఆర్డి రామచంద్రరావు, వైస్ ఎంపీపీ బందిలి వీరేష, టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, బిజెపి రూరల్ నాయకులు గీశాల శ్రీనివాసరావు, జనసేన రూరల్ కరపమండలాధ్యక్షులు కరెడ్ల గోవిందు ఎల్, బండారు మురళి, జనసేన నాయకులు సిరంగి శ్రీనివాసరావు, పాంద్రంకి రాజు, మాదారపు తాతాజీ, తాటికాయలు వీరబాబు,సంతోష్, తలాటం బుజ్జి, తలాటం దుర్గ బాబు,గేదెల చిన్నారావు,జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఆసుపత్రి కి నిధులు కేటాయించడం పట్ల హర్షం.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 27 :**కాకినాడ రంగరాయ జనరల్ ఆసుపత్రి కి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. కాకినాడ లో50 బెడ్స్ అత్యాధునిక క్రిటికల్ కేర్ ఐసియు విభాగాలు ఏర్పాటుచేస్తు ఒక్కో యూనిట్ కు 23కోట్ల 75 లక్షల నిధులు కేటాయించారని పేర్కొన్నారు. మెరుగైన వైద్యసేవలు అందాలని కూటమి ప్రభుత్వానికి అన్ని అండగా కేంద్రం సహాయసహకారాలు అందిస్తుందని కోన తెలిపారు.

## మోదుకూరు ఉపసర్పంచ్ గా దొరబాబు ఎన్నిక



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 27:**ఆలమూరు మండలం మోదుకూరు పంచాయతీ ఉపసర్పంచ్ ఉప ఎన్నిక గురువారం ప్రశాంతంగా జరిగింది. పంచాయతీ ఎన్నికల సమయంలో ఉప సర్పంచ్ పదవిని రెండున్నర సంవత్సరాలు పాటు ఇరువురికి ఇచ్చే విధంగా జెంటిల్మెన్ ఒప్పందం జరిగింది. దీనిలో భాగంగా ఉప సర్పంచ్ గా ఉన్న బి సుజాత తన పదవికి రాజీనామా చేయగ ఉప సర్పంచ్ పదవి ఖాళీగా ఉండటంతో ఎన్నికలు నిర్వహించడానికి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిలో బాగంగా గురువారం మోదుకూరు పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఉప ఎన్నికల్లో గొడితి దొరబాబు, యడ్లపల్లి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేయడంతో పోటీ అనివార్యమైంది. రావులపాలెం మండలం ఈవోపి ఆర్ డి బి.కృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఉప ఎన్నిక పోటీలో దొరబాబు ఎన్నికైనట్టు ప్రకటించారు. ఆమేరకు ఆయనకు ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె సాయి ప్రసాద్ పాల్గొన్నారు. ఉపసర్పంచ్ గా ఎన్నికైన దొరబాబును పలువురు అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పెనుమంట్ర, పెన్ పవర్,మార్చి-27:**
మండలంలోని మార్టేరు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో మార్టేరు, నెగ్గిపూడి, వెలగలేరు, సత్యవరం మరియు కొయ్యేటిపాడు గ్రామములకు నేడు ఉదయం 09:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కొత్త పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయుట కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని నరసాపురం ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే మధు కుమార్ గురువారం తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

## పల్లె బాటలో జనంతో మమేకమైన ఎమ్మెల్యే బత్తుల

- జనవాణి ద్వారా ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరణ





**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 27:** మండలంలోని నిడిగట్ల గ్రామంలో గురువారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేపట్టిన పల్లెబాట కార్యక్రమానికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు.కార్యక్రమంలో జనవాణి నిర్వహించి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించారు. కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమి హెచ్చుతగ్గులు, భూవివాదాలు, సంక్షేమ పథకాల సమస్యలు, రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, సాగునీరు, ఎంఎన్ఆర్ఈజీఎస్ పనులు, విద్య, వైద్యం, వ్యవసాయం వంటి పలురకాల సమస్యలపై ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు.పది నెలల పాలనలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతీ ఒక్కరూ కళ్ళారా చూస్తున్నారన్నారని నిడిగట్ల గ్రామంలో సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు.అలాగే త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బత్తుల తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం : రాజశేఖర్

మన ఊరి బడిని కాపాడుకుందాం అంటూ అవగాహన ర్యాలీ



**పెనుమంట్ర (పోడూరు) పెన్ పవర్, మార్చి -27:** ఉత్తమ విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం..వి రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం గుమ్మలూరు పంచాయితీ పరిధిలో గల ప్రభుత్వ ఉపాధ్యాయులు చినపేట, పైడావ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు తెలియచేయటమే కాక తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తామని హామీ ఇచ్చి పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ స్థానిక పాఠశాలలు మనకు, గ్రామాలకు పట్టుగొమ్మ అని మనం వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.గత రెండు సంవత్సరాలలో లక్షలాది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలు వీడి కాన్వెంట్ లకు వెళ్లడం ఆందోళనకరమైన విషయం అన్నారు, ఈ విధానం కొనసాగితే ప్రభుత్వ పాఠశాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది అన్నారు. సర్కార్ పాఠశాలలను ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలు కంటే దీటుగా తీర్చిదిద్దుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉపకార వేతనాలు, నాణ్యమైన విద్యాబోధన, విద్యా సామాగ్రి పంపిణీ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధనతోపాటు అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు.

పేద బడుగు బలహీన వర్గాలకు ఉచిత విద్య, సంక్షేమ పథకాలు అందని ద్రాక్షగా మారి విద్య హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మలూరు ఉపాధ్యాయులు %ఆ%. క్షేమమూర్తి, %వీ%. నాగేశ్వరావు, %ఆ%. మాధవి, %ఖ%. రమాదేవి, %వీ%. రావు, %ూ%. కుమారరాజా, %ం%. రజని, %వీ%. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## నూకాంబిక జాతర భక్తులకు అన్న ప్రసాదం



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 27:**ఆలమూరు మండలంలో ని చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాలకు వచ్చే భక్తులకు చింతలూరు ఆర్యవైశ్య సత్రం నందు ప్రసాదం వితరణ జరుగుతుందని ఆర్యవైశ్య సత్రం ప్రతినిధి కంచర్ల గంగారావు తెలిపారు. ఈనెల 29న నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవం 29న తీర్థ మహోత్సవం లకు దూర ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు మధ్యాహ్నం, సాయంత్రం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తనతోపాటు ఆర్యవైశ్య సంఘ నాయకులు గ్రామస్తులు ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గత పదేళ్లుగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడ క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు గంగారావు చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించిన పాలకవర్గం

**కొత్తపేట, పెన్ పవర్, మార్చి27:**చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని (ఎస్.డబ్ల్యూ.పి.సి.)ని గ్రామ సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు ,ఎంపీటీసీ సభ్యులు గురువారం పరిశీలించినారు. ఈసందర్భంగా ఎస్.డబ్ల్యూ.పి.సి. వద్ద జరుగు తడి ,పొడి చెత్తను వేరు చేసే విదానాన్ని ,దాని నుండి వర్మి కంపోస్టు ఎరువు ఏవిధంగా తయారు చేస్తున్నారు,అది వ్యవసాయనికి ఏవిధంగా ఉపయోగపడతుంది,దాని లాభాలు గురించి సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి వివరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఈవిషయం గుర్తించి ఇంటి దగ్గర ఉన్న చెత్తను ప్రోగుచేసి,పారిశుద్ధ్య కార్మికులు వచ్చినవెంటనే వారికి సహకరించి,పొడి -తడి చెత్తను వేరిచేసి వారికి అందించాలని,దీని ద్వారా పరిసరాల్లో స్వచ్ఛత శుభ్రత ఏర్పడడమే కాకుండా, దోమల వ్యప్తిని అరికట్టేందుకు మీవంతు క్రృషిచేసినట్లు ఉంటుందని,దానితో పాటు వ్యవసాయానికి మంచి పౌష్టిక ఎరువులు అందించినట్లు ఉంటుందని ప్రజలకు ఈవిషయంపై పూర్తి అవగాహన కల్పించేలా మన పాలకవర్గం గ్రామ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సర్పంచ్ కుడుపూడి రామలక్ష్మి పాలక వర్గ సభ్యులకు చూసించినారు.



## ప్రకృతి విపత్తుల నుండి రక్షణ పొందేందుకు ప్రభుత్వ-మ్యాక్ డ్రిల్ ప్రదర్శన





**చింతూరు పెన్ పవర్ మార్చి 27:**ప్రకృతి విపత్తులు తుఫాన్ వరదలు సమయంలో ఏ విధంగా రక్షణ పొందాలో ముందు మండలాల్లో ముందస్తు చర్యలో భాగంగా ప్రభుత్వం మ్యాక్ డ్రిల్ ప్రోగ్రాంను చింతూరు సంత బజార్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేశారు. వరదల్లో సహాయ సహకారాలు అందించేందుకుగాను వివిధ శాఖల ద్వారా ప్రదర్శన నిర్వహించారు. ముంపు జరిగిన ప్రాంతాల్లో ముందస్తుగా మెడికల్ సదుపాయం, ఆహార పదార్థాల తరలింపు, ప్రవాహంలో కొట్టుకుపోయే వారిని కాపాడే ప్రయత్నంలో భాగంగా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం వారు శబరి నదిలో బోట్లు ద్వారా ప్రమాదంలో కొట్టుకుపోతున్న వారిని రక్షించే విధానాన్ని ప్రాక్టికల్ గా ప్రదర్శించారు. భూకంపాలు వాటిల్లి కూలిపోయిన భవనాల్లో బాధితులను రక్షించే విధానాన్ని, మంటల్లో చిక్కుకొని ప్రమాదానికి గురి అవుతున్న వారిని అగ్నిమాపక శకటం సిబ్బంది ప్రదర్శన నిర్వహించి కాపాడే విధానాన్ని ప్రదర్శించారు. వరదల సమయంలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలను పశువర్ధక శాఖ అధికారులు పశువులను కాపాడే విధానాన్ని తెలిపారు. వరదల కారణంగా కలుషిత నీరు సేవించకుండా ప్రజలకు ఆర్డబ్ల్యూఎస్ వారు రక్షిత నీటిని అందించే విధానాన్ని రూపకల్పన చేశారు. జిసిసి ద్వారా ముంపు ప్రాంతాల్లో వరద బాధితులకు నిత్యావసరాలు అందించే విధానాన్ని తెలిపారు. ఐసిడిఎస్ సంస్థ ద్వారా గర్భిణీలకు చిన్న పిల్లలకు పోషకాహారం అందించే విధానం, వరదల్లో అధికంగా నీరు కలుషితం మైన నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డబ్ల్యూఎస్ వారి సూచనలు చేశారు. ముంపుకు గురైన విద్యుత్తు స్తంభాలు వాటి ద్వారా ప్రజలకు ప్రమాదం కలగకుండా సమాచారం అధికారులకు చేరవేసేలా ప్రజల నుండి సమాచారం కొరకు ఏపీ డి సి ఎల్ సంస్థ వారు ఏర్పాటు చేసిన సమాచార కేంద్రం తదితర సహాయక చర్యల ప్రదర్శన స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీవో జగన్నాథరావు, తాసిల్దార్ చిరంజీవి, ఎటపాక తాసిల్దార్ సుబ్బారావు, చింతూరు సీఐ. తెల్లం దుర్గాప్రసాద్, ఎస్ఐ రమేష్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ పుల్లయ్య, సూపరింటెండెంట్ కోటిరెడ్డి, ఏ టి డబ్ల్యు ఓ. కే సుజాత, ఆర్డీఓ చల్లారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్న మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీ స్కూల్ విద్యార్థి నవోదయకు ఎంపిక.



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 27:**మండలంలోని చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి పోతుల కీర్తిశ్రీ 2025 -26 ఏడాదికి గాను నవోదయకు జరిగిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు గురువారం మండల విద్యాశాఖ అధికారి భమిడిపాటి అప్పాజీ నేతాజీ స్కూల్ కి విచ్చేసి విద్యార్థి కీర్తిశ్రీని అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ స్కూల్ నుంచి పదేళ్ల కాలవ్యవధిలో సుమారు 24 మంది విద్యార్థులను నవోదయ విద్యాసంస్థలకు పంపించడం సామాన్య విషయం కాదని పేర్కొన్నారు. లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాసరావు ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు.

## సర్వాంగ సుందరంగా నూకాలమ్మ అమ్మవారి ఆలయం.



ఉగాది ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు.



**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి27:** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, కిర్లంపూడి పరిసరాల గ్రామాల భక్తులకు కొంగు బంగారంగా, ముద్రగడ కుటుంబీకులకు ఆడపడుచు గా మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న నూకాలమ్మ అమ్మవారి ఆలయం సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకుంది.ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీ సభ్యులు, ముద్రగడ కుటుంబీకులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే పనిలో నిమగ్నమయ్యారు. శు క్రవారం రాత్రి జాతర మహోత్సవాన్ని భారీ బాణాసంచాతో,పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే అమ్మవారి ఆలయానికి రంగులు వేసి, విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు.ఈ సందర్భంగా ప్రధాన రహదారికి రెండు వైపులా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి నిర్వహించే జాతర మహోత్సవానికి కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం, గ్రామాలకు చెందినవారు ఎక్కడ స్థిరపడినప్పటికీ కిర్లంపూడి తరలివచ్చి కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకోవడమే కాకుండా జాతర మహోత్సవాల్లో పాల్గొని సంతోషంగా గడుపుతారు. అమావాస్య రోజున అమ్మవారికి నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకుంటారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉగాది ఉత్సవాలను పరిష్కరించుకుని అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కొత్త అమావాస్యను పురస్కరించుకొని అమ్మవారి ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చి నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పాఠశాలల విలీనంపై విద్యాశాఖ అధికారులు సమీక్ష



**కాజులూరు,పెన్‌పవర్,మార్చి27:**మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం ఎంపీడీవో ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాలల విలీనంపై విద్యాశాఖ అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి డి.డేవిడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు హాజర య్యారు. ఈసందర్భంగా డీవైఈవో మాట్లాడుతూ మండల పరిధిలో 13 మండల పరిషత్ పాఠశాలలు విలీనం కాబడుతున్నాయన్నారు.పాఠశాలల విలీనం పై విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని వివరించారు. విద్యార్థులకు దూరభారం ఏర్పడుతుందని అధికారులకు వివరించారు.స్కూల్ ఎగ్గొట్టేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.పలు చోట్ల రహదారులు సరిగా లేకని పిల్లలు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో ఎక్కువగా శునకాల బెడద ఎక్కువగా ఉందని అధికారుల దృష్టిలో పెట్టారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.రాంబాబు మాట్లాడుతూ పాఠశాలల విలీనం చేయడం వలన విద్యాప్రమాణాలు మెరుగు పడతాయని,విద్యార్థులకు ఎంతో దోహదపడతాయన్నారు. నైపుణ్యతగల ఉపాధ్యాయులతో ప్రతి సబ్జెక్టుపైన విద్యార్థులకు పూర్తి అవగాహన ఉంటుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ప్రోత్సాహం ఉంటుందని పలువురు అధికారులు సూచించారు.కార్యక్రమంలో ఎంఈవో-2 పి.జాన్,కాజులూరు హెచ్ఎం పంపన కృష్ణ మూర్తి,పెనుమళ్ల జెడ్పీ హైస్కూల్ హెచ్.ఎం.శ్రీనివాస్,విలీనం కాబడుతున్న 13 పాఠశాలల హెచ్ఎంలు, పేరెంట్స్ కమిటీ చైర్మన్లు,తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ జాతరకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ప్రారంభం కానున్న జాతర మహోత్సవాలు
- 45 రోజులపాటు నిర్వహణ
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 27 :** భక్తులపాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల 28 నుంచి ఏప్రిల్ నెల 11 వ తేదీ వరకు సుమారు 45 రోజుల పాటు అమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్. సౌజన్య తెలిపారు. జాతర మహోత్సవాలను పురస్కరించుకుని ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అలాగే ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా డీఎస్పీ డి. శ్రీహరిరాజు పర్యవేక్షణలో ఎస్సై వి. మౌనిక ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు ఇతర జిల్లాల నుంచి తరలిరానున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం పలు స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారంతో చంటి పిల్లలకు పాలు, మజ్జిగ, మంచినీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అలాగే అమ్మవారి జాతరకు ముఖ్య అతిథులుగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో పాటు పలువురు పలువురు ప్రముఖులు హాజరు కానున్నట్లు ఈవో తెలిపారు. అలాగే జాతర మహోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జాతర రోజున మ్యూజికల్ బ్యాండ్, కళ్లు మిరుమిట్లు గొలిపే రంగురంగుల బాణాసంచా ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అధికారులు కోరారు.

# పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

- శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 27 :**మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని
శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.
గురువారం జగన్నాధపురం ఆజమ్ ఈ మసీదు నందు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కొండబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో అల్లాను ప్రార్థిస్తూ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యమని,
మనిషి సత్ప్రవర్తనతో నడవడానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయని ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో కొండబాబు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు అలీ ఖాన్, కార్యదర్శి భాష, ట్రెజరర్ ఎండి అన్సర్, ఎం.డి.ఖాన్,ఎస్.కె రహీమ్,తాజుద్దీన్,ఎం.ఏ. బేగ్, ఖాదర్ ఆలీ ఖాన్, జమీల్, ఫైసల్, అన్వర్,తదితరులు పాల్గొన్నారు.

# గండి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శిరీష దేవి...





**దేవీపట్నం,పెన్ పవర్,మార్చ్27:**మండలంలో పోలవరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రావడంతో ముందుగా రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష గోందురు గ్రామంలో వేంచేసి ఉన్న మాతృశ్రీ గండి పోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు.ఆలయ ఈవో గండి లక్ష్మి కుమార్ మరియు పురోహితులు పూర్ణ కలశం తో సాగర స్వాగతం పలికి ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నూతన ఆలయ నిర్మాణం గురించి ఈవో గండి లక్ష్మి కుమార్ ని అడిగి తెలుసుకుని ఆలయ అభివృద్ధికి కృషిచేసి నూతన ఆలయం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి క్లస్టర్ ఇన్చార్జి మాగాపు బాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, నియోజవర్గ మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్,కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా చైతన్య యాత్ర భారీ ర్యాలీతో సిపిఎం పార్టీ చింతూరు ఐటీడీఏ ముట్టడి






**చింతూరు పెన్ పవర్ మార్చి 27:**ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం పార్టీ, 500 మంది గిరిజనులు మండల కేంద్రం నుండి భారీ ర్యాలీగా కదలి వెళ్లి ఐటిడిఏ కార్యాలయాన్ని ముట్టడించారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని, వలస ఆదివాసీల గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పోలవరం ఆర్ అండ్ ఆర్ సమస్యతో పాటుగా పరిహారం పట్ల ప్రభుత్వం త్వరిత గతిన ఏర్పాట్లు చేయాలని, రేషన్ కార్డుల సమస్య పరిష్కరించాలని, కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదని, తుని కాకు ప్రోనింగ్ పనులు ఎందుకు చేపట్టలేదో సమాధానం చెప్పాలని, నినాదాలు చేస్తూ కదం తొక్కారు. కార్యాలయానికి చేరుకున్న ప్రజానీకానికి సమాధానం చెప్పేందుకు వచ్చిన ఏపీవోను నిలదీశారు. పత్రికల్లో గత మూడు రోజుల క్రితమే ఐటీడీఏ సమస్యలతో వస్తామని ప్రకటించిన కానీ గ్రీవెన్స్ డే రోజు కూడా పిఓ అందుబాటులో లేకుండా మరో మండలానికి వెళ్లిపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులు అంటే చాలా అలుసుగా చూస్తున్నారని బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని అలంకారప్రాయంగా ఉన్న ఐటీడీఏ ప్రజలకు ఎటువంటి సేవలు అందించడం లేదని తక్షణమే పిఓ వచ్చి తమ సమస్యలకు పరిష్కారం చేసే విధంగా మాట్లాడాలని కార్యాలయం వద్ద బయటాయించారు. అధికారులకు పిఓ తక్షణమే సమాచారం ఇవ్వడంతో గ్రామసభల్లో వేరే మండలంలో ఉన్నందున ఆలస్యం అయిందని సాయంత్రం మూడు గంటలకు వచ్చి ముఖ్య నాయకులతో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో భాగంగా స్థానిక వ్యక్తిగత మౌలిక సమస్యలపై పిఓ తో నాయకులు చర్చ జరిపారు. అనంతరం ప్రజల ముందుకు వచ్చి ఐటీడీఏ పీవో అపూర్వ భారత్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పట్ల ఆయా శాఖల వారీగా అధికారులను పంపించి త్వరితగతిన సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. తునికాకు సంబంధించి అటవీశాఖ అధికారులతో మాట్లాడి టెండర్లు పై చర్చ జరుపుతామన్నారు వలస ఆదివాసుల విద్యుత్ సమస్య పట్ల విద్యుత్ అధికారులతో సంప్రదింపులు జరుపుతామన్నారు. త్రాగునీటి సమస్య రెండు వారాల్లో పరిష్కారం చేస్తామని ఏప్రిల్ 15 నాటికి పోలవరం పిడిఎఫ్ ప్రకారం ఒక్కో గ్రామాన్ని తీసుకొని సమస్యను పరిష్కారం చేస్తామన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ అధ్యక్షతన జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏమీ అమలు కావడం లేదని, గ్రామాల్లో త్రాగునీరు రోడ్లు డ్రైన్లు సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉందన్నారు. మహిళలకు నెలకు 1500 రూపాయలు, 50 సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్య పింఛన్లు, జల జీవన్ పథకంతో త్రాగునీటి సౌకర్యం వంటివి ఏమి అమలు చేయడం లేదని తెలిపారు. గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏ కేవలం దరఖాస్తులు తీసుకోవడంతోనే
సరిపెట్టుకుంటున్నారని సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం పరిహారం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అధికారుల అవగాహన లోపం కొట్టొచ్చినట్లు కనపడుతుందన్నారు. మరో రెండు నెలల్లో ముంపు మండలాలు వరదల్లో చిక్కుకుంటాయని నిర్వాసితులు ఆందోళన పడుతున్న గాని అవగాహన లేని అధికారులను గ్రామ సభలకు పంపి సమయం వృధా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పాలక ప్రభుత్వాలు ప్రజల సమస్యల పట్ల దృష్టి సారించాలని లేకుంటే బాధిత ప్రజానీకంతో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం సమస్యలతో కూడిన దరఖాస్తులను ఏపీఓకు ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం ఎంపీపీ కారం లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు సేసం సురేష్ పులి సంతోష్ , సోయం చినబాబు, బాబు బొర్రయ్య, పాయం సీతారామయ్య ,ఎర్రంశెట్టి శ్రీనివాస్, మల్లం సుబ్బమ్మ, కారం సుందరయ్య, పోడియం లక్ష్మణ్, ఎంపీటీసీ పూనమ్ ప్రదీప్, సర్పంచ్ మారయ్య బొగ్గా ఎంకమ్మ, మొట్టమ రాజయ్య పార్వతి, చింత రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# వాడపల్లి చందన వెంకన్న హుండీ ఆదాయం రూ 1 కోటి 23 లక్షలు



**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 27:** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయాన్ని గురువారం ప్రారంభించారు. 31 రోజుల కు రూ 1,23,25,672 కోట్లు బంగారం 10 గ్రాములు- వెండి 1 కేజీ 925 గ్రాములు 20 విదేశీ కరెన్సీ నోట్లు సమకూరాయి అలాగే క్షేత్రపాలకుడు విశ్వేశ్వర స్వామి హుండీ ఆదాయం 2,99,236 లక్షలు సమకూరింది ఈ లెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్రావు తనిఖీ అధికారి టీవీఎస్ ఆర్ ప్రసాద్ మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు జిల్లా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షులు కరటూరి నరసింహారావు ఈవో లు బి కిరణ్ బి నరేంద్ర కుమార్ ఆలయ సిబ్బంది గ్రామస్తులు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉపసర్పంచ్ ఎన్నికల్లో టీడీపీ అడ్డదారులు

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 27:** ఆత్రేయపురం టిడిపి నాయకులు విలువలు విశ్వాసనీయతకు తిలోదకాలు ఇచ్చి అడ్డదారుల్లో ఉప సర్పంచ్ పదవిని దక్కించుకోవడం సిగ్గుచేటని మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ కనుమూరి శ్రీనివాస రాజు అన్నారు. గతం లో సర్పంచ్, ఉప సర్పంచ్ రెండింటిని వైఎస్ఆర్సిపి కైవసం చేసుకుంది అప్పుడు ఉప సర్పంచ్ పదవి చిన్నం బేబీ, మావుళ్ళ శ్రీనివాస్ రావు అను ఇరువురికి కావాలని పట్టుబట్టడంతో జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం మొదటి రెండున్నర సంవత్సరాలు చిన్నం బేబీ తదుపరి రెండున్నర సంవత్సరాలు మావుళ్ళ శ్రీనివాసరావు కి ఒప్పందం చేశారు.అనుకున్న ఒప్పందం ప్రకారం చిన్నం బేబీ పదవీకాలం పూర్తి కావడంతో ఆమె పదవికి రాజీనామా చేయగా ఉప ఎన్నికల నేపథ్యంలో ఈ పదవి ఇదే పార్టీ వార్డు మెంబర్ అయినటువంటి మావుళ్ళ శ్రీనివాస్ కి ఒప్పందం ప్రకారం ఇవ్వాలి గురువారం ఉదయం ఎన్నికలు కావడంతో వైఎస్ఆర్సిపి కి చెందిన కనుమూరి సూర్య సుందర సీతకుమారి ఇంటి వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు వార్డ్ మెంబెర్స్ సమావేశం ఏర్పాటు చేసుకొని మావుళ్ళ శ్రీనివాసరావు నూ ఉప సర్పంచ్ గా ఎన్నుకొని గ్రామపంచాయతీకి వెళ్లి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నరు.తర్వాత మావుళ్ళ శ్రీనివాసరావును టిడిపి పెద్దలు మభ్యపెట్టి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి కండువాను మావుళ్ళ శ్రీనివాసరావుకు కప్పి టిడిపి పార్టీ ఉపసర్పంచిగా ప్రకటించుకోవడం అన్యాయ రాజకీయాలకు నిదర్శమని అన్నారు.



# అపరాల సాగుపై రైతులు దృష్టిపెట్టాలి

**కాజులూరు,పెన్‌పవర్,మార్చి27:**మండల పరిధిలోని రైతులు అపరాలు సాగుచేసేందుకు ముందుకు రావాలని మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ అన్నారు.గ్రామాల్లోని రైతులు పెసర,మినుము పంటలను పండించేందుకు ప్రతి రైతు దృష్టిపెట్టాలని ఆయన సూచించారు. గురువారం గొల్లపాలెం రైతు భరోసా కేంద్రంలో రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ తొలకరి,ధాళ్వా పంట అనంతరం మూడవ పంటగా అపరాలు పండించేవారని ఆయన గుర్తుచేశారు. వీటితోపాటు పశువులకు సంబంధించి పచ్చిరొట్టను పెంచుతూ భూ సారవంతాన్ని పెంచేందుకు రైతలు పిల్లిపెసర,జనుము,జొన్నతదితర పంటలు పండించేవారు.అయితే ఇటీవల అపరాల సాగు చేయడం మానివేశారు. గోదావరి జిల్లాల్లో రైతాంగం ఎక్కువుగా వరిపంటలపైనే ఆధారపడుతున్నార న్నారు. అయితే వరిపంటలతోపాటు అదనపు ఆదాయం తెచ్చేందుకు అపరాల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విత్తనాలను రూ.50 శాతం రాయితీపై రైతులకు అందించనుందని ఆయన వివరించారు. ప్రస్తుతం మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో పెసర,మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మినుము విత్తనాలు ప్రస్తుతం మార్కెట్ ధర నాలుగు కేజీలు రూ.560 లు ఉండగా,సబ్సీడీపై రూ.260 కే ఇవ్వడం జరుగుతుందన్నారు. పెసర మార్కెట్ ధర రూ.520 ఉండగా, సబ్సీడీపై రూ.260 కి రైతు భరోసా కేంద్రాల్లో అందజేయడం జరుగుతుంది .విత్తనాలు కావాల్సిన వారు గ్రామాల్లోని రైతు కేంద్రాలలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# వార్డ్ అభివృద్ధి కి ప్రాధాన్యత

- వార్డ్ లో జరుగుతున్నా అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి : బోండా



**గాజువాక : పెన్ పవర్ ,మార్చి 27** జి వి యం సి 87వ వార్డ్ పరిధి సగర కాలనీలో ఫ్లోరింగ్ మరియు కాశీపాలెంలో రోడ్ అభివృద్ధి పనులను రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో సుమారు 20 లక్షల రూపాయలతో శంకుస్థాపనలు జరిగాయని ఇప్పుడు పనులు ప్రారంభమైయాయని,ప్రజలు ఎప్పటినుంచో సీసీ ఫ్లాట్ఫార్మ మరియు రోడ్లు సరిగ్గా లేక ఇబందులు పడుతున్నారని, వారి సమస్య పరిస్కారం అవుతుందని, సంబంధిత కాంట్రాక్టర్ ను కలిసి పని నాణ్యతలో రాజీ పడవొద్దని వార్డ్ అభివృద్ధికే తను మొదటి ప్రాధాన్యత ఇస్తానని దినదిన అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో వార్డ్ ను అభివృద్ధి చేసి అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలబెడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు ద్రోణాద్రి అప్పలనాయుడు, కడుపుట్ల శ్రీను, నూకరాజు, రుక్మిణి సగర కాలనీ మరియు కాశీపాలెం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పక్కా డాక్యుమెంట్లతో రీ సర్వే జరగాలి

- జేసీ ఎస్.ఎస్.శోబిక వెల్లడి



**కురుపాం/కొమరాడ, పెన్ పవర్, మార్చి 27 :** జిల్లాలో జరుగుతున్న రెండవ విడత రీ సర్వేలో డాక్యుమెంట్లు పక్కాగా ఉండాలని, సమగ్ర విచారణ చేపట్టి తుది నిర్ణయం తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక సంబంధిత అధికారులను ఆదేశించారు. కొమరాడ మండలం విక్రంపురం గ్రామంలో గురువారం ఆమె పర్యటించి రెండవ విడత రీ సర్వే పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే చేపడుతున్న గ్రామాల్లో ముందుగా సమాచారం అందించాలని, తగు రశీదులను పొందాలని స్పష్టం చేశారు. భూముల రీసర్వేలో తలెత్తిన లోపాలను భూయజమానికి ముందుగా నోటీసు ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. వివాదస్పద భూములకు సంబంధించిన వివరాలు ఆయా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆమె అన్నారు. రీసర్వే లో ఎక్కడ లోపాలు ఉండరాదని అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జేసీ స్పష్టం చేశారు.
ఈ పర్యటన కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబివిలో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం.



**అనంతగిరి పెన్ పవర్ మార్చి 27.** అల్లూరి జిల్లా అరకులోయ నియోజకవర్గం అనంతగిరి మండలం కొత్తూరు కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో 2025ఽ26 ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. సుశీల గురువారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అనంతగిరి మండలం కొత్తూరు కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సుమారు 52 సీట్లు కాలీగా ఉన్నాయనీ, కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాలలో సుమారు 44 సీట్లు కాలిగా ఉన్నాయన్నారు. 6వ తరగతిలో 40 సీట్లు. 7వ తరగతిలో 3 సీట్లు. 8వ తరగతిలో 4 సీట్లు. 9వ తరగతిలో 4 సీట్లు. 10వ తరగతిలో 1సీట్లు కాలిగా ఉన్నాయన్నారు. కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 40 సీట్లు,2వ సంవత్సరం ఎం పీ సి గ్రూప్ లో4 సీట్లు కాలిగిన ఉన్నాయన్నారు, దరఖాస్తు చేసుకోవటానికి 22 మార్చి 2025 నుండి 11 ఏప్రిల్ 2025 వరకు కేజీబీవీ వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ సుశీల ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 63001 79065. 83094 85007. ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని ఆమే విజ్ఞప్తి చేశారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన బడివీడు పిల్లలకు, తల్లితండ్రులు లేని పిల్లలకు, అనాథ పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్ సుశీల స్పష్టం చేశారు.

## జీకే వీధి మండల పేసా కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షునిగా కొర్ర బలరాం, ప్రధాన కార్యదర్శిగా మాదిరి చంటిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చ్ 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో గల 16 పంచాయతీల పేసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు మండల కేంద్రంలో గల వెలుగు సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. సమావేశంలో మండల కార్యవర్గమును అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా గొర్లె వీర వెంకట్, మండల పేసా అధ్యక్షునిగా కొర్ర బలరాం, ఉపాధ్యక్షులుగా కొర్ర భూపతి, కొర్ర మార్కు రాజు, ప్రధాన కార్యదర్శిగా మాదిరి చంటిబాబు, కోశాధికారిగా లకే రామచంద్రుడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కార్యదర్శులుగా గబులంగి గణేష్,మొట్టడం రాంబాబు,చిక్కుడు అశోక్,కిల్లో ధర్మారావు లను ఎన్నుకున్నారు. అనంతరం 16 మంది వర్కింగ్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల పేసా అధ్యక్షుడు బలరాం మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి మండల పేసా కార్యవర్గం గిరిజన హక్కులు చట్టాల పరిరక్షణకై అంతఃకరణ శుద్ధితో పనిచేయాలని తెలిపారు.

## మృతుని కుటుంబానికి డాక్టర్ కందుల ఆర్థిక సహాయం



**అల్లిపురం పెన్ పవర్ మార్చ్ 27:** స్థానిక 32వ వార్డు అల్లిపురం, నెరేళ్ల కోనేరు ప్రాంతంలో మృతి చెందిన రాజారావు కుటుంబానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అండగా నిలిచారు.ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ వార్డు ప్రజలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉండి వారికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా 24 గంటల్లో వారికి తన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు.
ఇప్పటికే వార్డు అభివృద్ధికి తాను అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు.
చాలా వరకు అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని, మరికొన్ని పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, నీలబాబు, రవి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి జిల్లాగా మారింది...!

- జిల్లాలో కొన్ని శాఖల్లో క్రింద స్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి అధికారులపై అవినీతి ఆరోపణలు
- అవినీతి నిరోధక శాఖ దృష్టి పెడితే మరికొన్ని చేపలు వలలో పడే అవకాశం..
- జిల్లాపై ప్రభుత్వం దృష్టి సారించాలన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురుపాం /పార్వతీపురం:పెన్ పవర్, మార్చి -27,** పార్వతీపురం మన్యం జిల్లా అవినీతి జిల్లాగా మారిందని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. జిల్లా మత్స్య శాఖ అధికారి అవినీతి నిరోధక శాఖకు చిక్కిన విషయమై గురువారం ఆ పార్టీ ఓ బి సి జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, జిల్లా నాయకులు కోలా కిరణ్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు స్పందించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పార్వతీపురం, పాలకొండ, సాలూరు మూడు నియోజకవర్గాల కేంద్రాలలో అధికారులు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కారంటే జిల్లాలో అవినీతి ఏ మేరకు పేరుకుపోయిందో అంచనా వేయొచ్చు అన్నారు. పాలకులు, ఉన్నతాధికారుల నుండి భయం లేకపోవడంతో జిల్లాలోని కొన్ని శాఖలకు చెందిన కిందిస్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి అధికారి వరకు అవినీతికి అంతులేకుండా పోతుందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న జీతాలను పక్కన పెట్టి, లంచాలు తీసుకోవడం అనేది హక్కుగా భావించే స్థాయికి ఆయా శాఖలకు చెందిన సిబ్బంది, అధికారులు చేరుకోవటం బాధాకరమన్నారు. ముఖ్యంగా గ్రామ, పంచాయితీ స్థాయి మొదలుకొని మున్సిపాలిటీ వరకు ఉన్న పరిధిలో అడుగడుగునా అవినీతి పేరుకుపోయిందని ఆరోపించారు. కొన్ని శాఖలకు చెందిన సిబ్బంది, అధికారులు క్యాలిక్యులేటర్ లో పర్సంటేజ్ లు లెక్కలు వేసి మరి తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులే కాకుండా, జిల్లాలో పెద్దపెద్ద నాయకులు మొదలుకొని చోటా మోటా నాయకులు వరకు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కొన్ని శాఖలకు చెందిన సిబ్బంది, అధికారులతో పాటు పెద్ద చిన్న నాయకులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ప్రజలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారని ఆరోపించారు. పార్వతీపురం మన్యం జిల్లా అంటే అవినీతికి అక్రమ సంపాదనకు అడ్డాగా మారిందని ఆరోపించారు. కొంతమంది ఉద్యోగులు చక్కగా సంపాదించుకోవచ్చనే లక్ష్యంతో పార్వతీపురం మన్యం జిల్లాలో పోస్టింగు కోసం తహతహలాడుతారనే ఆరోపణ కూడా లేకపోలేదు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పోస్టింగుల కోసం బదిలీల కోసం ఉద్యోగులు కొంత మొత్తాన్ని కొంతమంది నాయకులకు సమర్పించుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయన్నారు. జిల్లాలో నాయకుల లెటర్లు ఉంటేనే బదిలీలు జరుగుతాయని ఆరోపణలు లేకపోలేదు అన్నారు. ఎప్పుడైతే పాలకులు ఉన్నతాధికారుల నుండి భయం ఉండదో... అప్పుడే అవినీతి చోటు చేసుకుంటుంది అన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఆ పరిస్థితి నెలకొంది అన్నారు. అవినీతి ఆరోపణలు ఉన్న ఆయా శాఖలకు చెందిన అధికారుల ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా పాలకులు, ఉన్నతాధికారులు జిల్లాలోని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న శాఖలపై దృష్టి సారించి, ప్రజలను పీడించుకొని తింటున్న అధికారులు, సిబ్బందిని కఠినంగా శిక్షించాలని కోరారు. ముఖ్యంగా పార్వతీపురం మన్యం జిల్లాలో వేళ్ళూనుకొని ఉన్న అవినీతిని పెకలించేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని వారు కోరారు. అవినీతి నిరోధక శాఖ పార్వతీపురం మన్యం జిల్లా పై దృష్టి సారిస్తే మరికొన్ని పెద్ద చేపలు వాళ్లకు చిక్కే అవకాశం లేకపోలేదన్నారు. ఇక్కడ ప్రజల మంచితనాన్ని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అవినీతికి పాల్పడుతున్న వారిని గుర్తించి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## కే.జీ.హెచ్ లో మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధి కొరకు ఎన్.టి.పి.సి. రూ.2 కోట్ల విరాళం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మార్చి 27 :** ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చే కింగ్ జార్జి ఆసుపత్రిలో మరిన్ని మౌలిక వసతు ల కల్పనకు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు గాను సీఎస్సార్ కింద ఎన్.టి.పి.సి. సంస్థ రూ.2 కోట్ల విరాళం అందించింది. జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ను గురువారం తన ఛాంబర్లో కలిసిన ఎన్.టి.పి.సి. సంస్థ ప్రతిని ధులు ఈ మేరకు సంబంధిత చెక్కును అందజే శారు. పేదలకు మరిన్ని వైద్య సదుపాయాలు కల్పన, ఆధునిక వైద్య పరికరాలు కొనుగోలు, వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు గాను సంబంధిత సీఎస్సార్ నిధులను ఉపయోగించా లని సంబంధిత అధికారులకు ఈ సందర్బంగా కలెక్టర్ సూచించారు. దయాలసిస్ యంత్రాల కొనుగోలుకు, ఆపరేషన్ థియేటర్ అభివృద్ధి కొరకు వినియోగించేందుకు ప్రణాళిక చేసినట్లు కేజీహెచ్ సూరింటెండెంట్ డా. కె. శివానంద తెలిపారు. నెఫ్రాలజీ విభాగంలో ఆరు దయాల సిస్ యూనిట్లు, భవనగర్ వార్డులో నాలుగు దయాలసిస్ యూనిట్లు నెలకొల్పేందుకు, ఆపరే షన్ థియేటర్లో వివిధ ఆధునిక పరికరాల కొను గోలు, సదుపాయాల కల్పనకు చర్యలు తీసు కుంటామని వివరించారు. ఎన్.టి.పి.సి. సింహా ద్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీర్ శర్మ, ఏజీఎం (హెచ్.ఆర్.) బి.బి. పాత్ర, సీఎస్సార్ మేనేజర్ కె. ప్రకాశరావు, సీపీవో పాల్గొన్నారు.

## టెర్రరిస్టుల నుంచి జరిగే ప్రమాదాల విషయంలో ఆక్టోపస్ టీం ఆధ్వర్యంలో మాక్ డ్రిల్



- టెర్రరిస్టుల దాడులపై అవగాహన కలిగి అప్రమ త్తంగా ఉండాలి
- టెర్రరిస్టుల నుంచి జరిగే ప్రమాదాల విషయంలో
- అందరినీ అలర్ట్ చేసే విధంగా అలారం సిస్టం ఏర్పాటు
- ఆక్టోపస్ సేవలపై సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,విశాఖపట్టణం, మార్చి 27. :** అనుకోని రీతిలో జరిగే టెర్రరిస్టుల దాడులపై అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉంటూ ఎదుర్కోవాలని జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ పేర్కొన్నారు. అన్ని ప్రభు త్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద తగిన సన్న ద్ధత ఏర్పాట్లు చేసుకోవాలని, భద్రతా ప్రమాణా లు పాటించాలని సూచించారు. అగ్ని ప్రమాదా లు లేదా టెర్రరిస్టుల నుంచి జరిగే ప్రమాదాల విషయంలో అందరినీ అలర్ట్ చేసే విధంగా అలా రం సిస్టం ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యతకత ఉందన్నారు. ఆక్టోపస్ సేవలపై సమీక్షలో భాగం గా గురువారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఆక్టోపస్ రాష్ట్ర ఆపరేషన్ అధికారి, డీఎస్పీ జగ్గునాయుడు, ఇన్ ఛార్జి అధికారి, డీఎస్పీ మధుసూధనరావులు ముందుగా ఆ సంస్థ ద్వారా అందే సేవలను విపులంగా వివ రించారు. ఊహించని ప్రమాదాల నుంచి ప్రల జకు సంపూర్ణ రక్షణ కల్పించేందుకు ఆక్టోపస్ పని చేస్తోందని, రాష్ట్రంలోని తిరుపతి, గన్నవ రం కేంద్రాలుగా రెండు ఆపరేషన్ యూనిట్లు సేవలందిస్తున్నాయని, మూడో యూనిట్ విశాఖపట్టణంలో నెలకొల్పేందుకు యోచిస్తు న్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఆక్టోపస్ శిక్షణ, ఇతర కార్యక్రమాలకు సంబంధించిన వీడియో ను ప్రదర్శించారు.జిల్లా రెవెన్యూ అధికారి మా ట్లాడుతూ ప్రజల రక్షణకు సంబంధించి ఆక్టోపస్ అభినందనీయమైన సేవలందిస్తోందని ప్రశం సించారు. ఆక్టోపస్ ద్వారా అందే సేవలపై అం దరూ అవగాహన కలిగి ఉండాలని, అనుకోని ప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలి, ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకోవా లన్నారు. టెర్రరిస్టుల నుంచి ఊహించని రీతిలో ఏదైనా ప్రమాదం వాటిల్లితే అన్ని శాఖలు అప్ర మత్తంగా ఉండి దాడులను ఎదుర్కోవాలని చెప్పారు. ఫైర్, విద్యుత్, వైద్యారోగ్య, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ సిబ్బంది, అధికారులు అను క్షణం అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ నష్టం వాటిల్లకుండా జాగ్రత్త వహించాలని డీఆర్వో సూచించారు. 1971 పాకిస్థాన్ దాడి, ముంబ యిలో తాజ్ పై జరిగిన దాడులు, హైదరాబాద్ గోకుల్ చాట్, లుంబినీ పార్కు వద్ద జరిగిన దాడుల తర్వాత ఆక్టోపస్ లాంటి సంస్థల ఏర్పా టు జోరందుకుందని, ఆంధ్రప్రదేశ్ లోని ఆక్టో పస్ మిగతా రాష్ట్రాల్లోని సంస్థల కంటే భిన్నంగా సేవలందిస్తోందని గుర్తు చేశారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఆక్టోపస్ టీం ఆధ్వర్యం లో జరిగే మాక్ డ్రిల్ కు అందరూ హాజరుకా వాలని సూచించారు.ఆక్టోపస్ ఆప రేషన్ టీం అధికారులు, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఈపీ డీసీఎల్ ఎస్.ఈ.శ్యాంబాబు, అగ్ని మాపక శాఖ ఏడీఎఫ్వో సింహాచలం, వైద్యారోగ్య శాఖ సర్వే యిలెన్స్ అధికారి ప్రసాద్,ఆర్ %డ% బిఈఈ, పోలీ సు, రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు, తదితర లు పాల్గొన్నారు.



## వార్డ్ అభివృద్ధి కి ప్రాధాన్యత

- వార్డ్ లో జరుగుతున్నా అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర కార్యదర్శి : బోండా





**గాజువాక : పెన్ పవర్ ,మార్చి 27** జి వి యం సి 87వ వార్డ్ పరిధి సగర కాలనీలో ఫ్లోరింగ్ మరియు కాశీపాలెంలో రోడ్ అభవృద్ధి పనులను రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో సుమారు 20 లక్షల రూపాయలతో శంకుస్థాపనలు జరిగాయని ఇప్పుడు పనులు ప్రారంభమైయాయని,ప్రజలు ఎప్పటినుంచో సీసీ ఫ్లాట్ఫార్మ మరియు రోడ్లు సరిగ్గా లేక ఇబందులు పడుతున్నారని, వారి సమస్య పరిస్కారం అవుతుందని, సంబంధిత కాంట్రాక్టర్ ను కలిసి పని నాణ్యతలో రాజీ పడవొద్దని వార్డ్ అభివృద్ధికే తను మొదటి ప్రాధాన్యత ఇస్తానని దినదిన అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో వార్డ్ ను అభివృద్ధి చేసి అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలబెడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు ద్రోణాద్రి అప్పలనాయుడు, కడుపుట్ల శ్రీను, నూకరాజు, రుక్మిణి సగర కాలనీ మరియు కాశీపాలెం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ పనులను ప్రారంభించిన సర్పంచ్

సిరిబాల బుజ్జి బాబు



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ మార్చి 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయితీ కేంద్రమైన దేవరాపల్లిలో సుమారు 29 లక్షల 70 వేల రూపాయలతో చేపడుతున్న జల జీవన్ మిషన్ పనులను స్థానిక సర్పంచ్ సిరి బాల బుజ్జి బాబు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వేసవిని దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తగా ప్రజలకు త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడుతుందని తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో రోడ్లు త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు విశేష కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లకే రామారావు, సాగిన చిరంజీవి, పాడి శ్రీనివాసు, పేసా ఉపాధ్యక్షులు మొట్టడం రాంబాబు, పేసా కార్యదర్శి కుమ్మరి రామలింగం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం బనకచర్ల ప్రాజెక్టు అడుగులు

**ఒంగోలు, మార్చి 27, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే చెబుతున్న పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానానికి 81,900 కోట్లు ఖర్చు అవుతుందని లెక్కలు తేల్చింది ప్రభుత్వం. అయితే ఈ భారం రాష్ట్ర ఖజానాపై పడకుండా "ఆపరేషన్ మోడల్"లో అనుసంధానాన్ని పూర్తి చేయనుంది. దీనికి సంబంధించిన ఒక రూట్ మ్యాప్‌ని రెడీ చేస్తోంది ఏపీ ప్రభుత్వం. దీనికి సంబంధించిన అన్ని అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. గోదావరి జలాలను పోలవరం నుంచి లిఫ్టుల ద్వారా తరలించేందుకు అయ్యే విద్యుత్ వినియోగాన్ని ప్రాజెక్టు ప్రాంతంలోనే పంప్డ్ స్టోరేజ్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు నెలకొల్పడం ద్వారా ఉత్పత్తి చేసి భారం తగ్గించవచ్చుని చెప్పారు. దీనిపై సోమవారం సచివాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుల అనుసంధానానికి సంబంధించి డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఈ ఏడాది జూన్ 20 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇదే ఏడాది అక్టోబర్ 20 కల్లా ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ ఆమోదం పొందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు తెలిపారు. పర్యావరణ అనుమతులు కూడా పొంది, త్వరగా పనులు ప్రారంభించాలని చెప్పారు. పోలవరం-బనకచర్ల అనుసంధానానికి మొత్తం రూ.81,900 కోట్లు ఖర్చుకానుంది. ఈ అనుసంధానం ద్వారా రోజుకు 2 టీఎంసీలు డిశ్చార్జ్ అవుతుంది. 368.60 కిలోమీటర్లు ఓపెన్ కెనాల్ ద్వారా నీరు తరలిస్తారు. మెయిన్ టన్నెల్ 20.50 కిలోమీటర్లు ఉండగా, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ 6.60 కిలోమీటర్లు, పైపులైను 17 కిలోమీటర్ల వరకు నిర్మిస్తారు. దీని కోసం మొత్తం 9 లిఫ్టులు వినియోగిస్తారు. 3,377 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు 15,300 ఎకరాల అటవీ భూమితో కలిపి మొత్తం 54,000 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది. అలాగే బొల్లాపల్లి రిజర్వాయర్ కోసం 5 గ్రామాల్లో 18 నివాస ప్రాంతాల వారికి పునరావాసం కల్పించాల్సి ఉంది. ఈ అనుసంధాన ప్రక్రియను ప్రభుత్వం



మొత్తం 3 సెగ్మెంట్లుగా చేపట్టనుంది. పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజ్ దిగువన ఉన్న పవిత్ర సంగమం వరకు తాడిపూడి వరద కాలువ ద్వారా 175 కిలోమీటర్ల వరకు 18,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు. దీనికి 1,401 ఎకరాల భూమి అవసరం అవుతుంది. దీని కోసం రూ.13,800 కోట్లు ఖర్చు కానుంది. వైకుంఠపురం నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తీసుకువెళ్తారు. ఇందుకు ఓపెన్ కెనాల్ 83.40 కిలోమీటర్లు, 12.05 కిలోమీటర్లు పైపులైన్, 6 లిఫ్టులు నిర్మిస్తారు. 2,493 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తారు. 230 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ సెగ్మెంట్‌లోని బొల్లాపల్లి రిజర్వాయర్‌కు 152 టీఎంసీల లైవ్ స్టోరేజ్ సామర్థ్యం ఉంటుంది. ఇందుకు రూ.35,750 కోట్ల వ్యయం అవుతుంది.బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు 23,000 క్యూసెక్కుల డిశ్చార్జ్‌తో నీటిని తరలిస్తారు.

ఇందుకు ఓపెన్ కెనాల్ 109.80 కిలోమీటర్లు, పైపులైన్ 5.7 కిలోమీటర్లు, మెయిన్ టన్నెల్, సిద్ధాపురం ట్విన్ టన్నెల్స్ నిర్మిస్తారు. దీనికి రూ.32,350 కోట్ల ఖర్చు అవుతుంది. పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తైతే రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు ఇవే. మొత్తం 12.4 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుంది. కాలువ ప్రవహించే సుమారు 400 కిలోమీటర్లు పొడవునా ఉన్న గ్రామాలకు తాగునీటి సమస్య తీరడంతోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయి. అలాగే 430 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. బొల్లాపల్లి రిజర్వాయర్‌లో మత్స్యసంపద... ఇలా వివిధ మార్గాల్లో ఏడాదికి రూ.12,294 కోట్ల సంపద సృష్టి జరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మరి ఏపీ ప్రభుత్వం వేస్తున్న ఈ అంచనాలు ఏ మేరకు సాకారం అవుతాయో చూడాలి

# మైనింగ్ అక్రమాలపై 76 పేజీల నివేదిక

**కర్నూలు, మార్చి 27, పెన్ పవర్:** వైసీపీ హయంలో ఆంధ్రప్రదేవ్ డిజిటల్ కార్పొరేషన్‌లో భారీగా అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ శాఖ విచారణలో గుర్తించారు. దర్యాప్తు నివేదిక ప్రభుత్వానికి చేరింది. అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది.వైసీపీ ప్రభుత్వ హయంలో ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ నివేదిక ప్రభుత్వానికి చేరింది. నాటి వీసీ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు అక్రమాలకు బాధ్యులైన ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వానికి నష్టం కలిగించిన వారిపై న్యాయపరమైన చర్యలతో పాటు క్రమశిక్షణ చర్యలకు కమిషన్ సిఫార్సు చేసింది.ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో లేని ఉద్యోగులకు జీతాల చెల్లింపు మొదలుకుని ప్రతి వ్యవహారంలో అక్రమాలు జరిగినట్టు విజిలెన్స్ గుర్తించింది. ఫలితంగా నాలుగేళ్లలో దాదాపు రూ.171 కోట్ల రుపాయల దుర్వినియోగం అయ్యాయని వాటిలో రూ.139 కోట్ల రుపాయలు ఇప్పటికే చెల్లింపులు జరిపినట్టు నివేదికలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సీఐడీ, ఏసీబీతో దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక పేర్కొంది.ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో కోట్లాది రుపాయల దుర్వినియోగమైనట్టు తేలడంతో ఏపీ డిజిటల్ కార్పొరేషన్ వీసీ ఎండీగా వ్యవహరించిన చిన్న వాసుదేవరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజిలెన్స్ సిఫార్సు చేసింది.వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా డబ్బు దుర్వినియోగం చేశారని ఇందుకు బాధ్యులైన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫార్సు చేసింది. డేటా మోటిఫ్ డిజిటల్ మీడియా, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని టెక్నో క్రియేషన్స్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట్స్, అవిసా మీడియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సాయి అడ్వర్‌టైజింగ్, ఆర్ఆర్ మీడియా అడ్వర్‌టైజింగ్, త్రీ అటమ్ లీవ్స్ సంస్థలు మోస పూరితంగా ప్రభుత్వానికి నష్టం వాటిల్లేలా చేశారని విజిలెన్స్ నివేదిక ఆరోపించింది.డెక్కన్ మీడియా, త్రీ అటమ్ లీవ్స్ స్టోరీ టెల్లింగ్ సంస్థలు జీఎస్టీ ఎగవేతలకు పాల్పడ్డారని, నగదు చెల్లింపుల్లో జరిగిన అక్రమాలను సరి చేయాలని విజిలెన్స్ నివేదికలో సిఫార్సు చేశారు. ఏపీడీసీ కార్యకలాపాలపై పూర్తి స్థాయిలో సీఐడీ, ఏసీబీ దర్యాప్తు జరపాలని విజిలెన్స్ నివేదిక అభిప్రాయపడింది.ఏపీడీసీలో జరిగిన అక్రమాలకు అప్పటి వీసీ ఎండీ చిన్న వాసుదేవరెడ్డి బాధ్యుడని విజిలెన్స్ నివేదిక పేర్కొంది. ఐ డ్రీమ్ వ్యవస్థాపకుడైన చిన వాసుదేవరెడ్డి ఐపాక్, ఐ డ్రీమ్ ఉద్యోగులను ఏపీడీసీలో ఉద్యోగులుగా చూపినట్టు విజిలెన్స్ నివేదిక పేర్కొంది. అనుభవం, అర్హతలు లేని వారిని ఉద్యోగులుగా నియమించడంలో వాసుదేవ రెడ్డి కీలకంగా వ్యవహరించారని విజిలెన్స్ ఆరోపించింది. లేని సంస్థలకు చెల్లింపులు జరపడం ద్వారా రూ. 37.20కోట్లను ఖర్చు చేసి ప్రభుత్వానికి నష్టం కలిగించారని పేర్కొంది. డేటా మోటిఫ్, జిపిఆర్ పబ్లికేషన్స్, డెక్కన్ మీడియా, సాయి నందిని క్రియేషన్స్, త్రీ ఆటమ్ లీవ్స్, అవిసా మీడియా, సాయి అడ్వర్టైజింగ్, షాలోక్ ఎంటర్‌టైన్‌మెంట?, ఆర్ఆర్ మీడియా సంస్థలకు లబ్ది చేకూర్చినట్టు పేర్కొన్నారు.ఏపీడీసీలో అక్రమాలను చూసి చూడనట్టు వదిలేసినందుకు, అర్హత లేని వారిని ఉద్యోగాల్లో నియమించినందుకు.. సెలక్షన్ కమిటీలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై లీగల్ యాక్షన్‌తో పాటు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు.వీరిలో ఐ అండ్ పీఆర్ కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్ఎల్ సభ్యుడు ఐఆర్ఏఎస్ అధికారి మధుసూదన్ రెడ్డి, కె.హేమచంద్రారెడ్డి, పి.ప్రతాప్, ఐ అండ్ పీఆర్ సీఈ ఓ.మధుసూదన, చీఫ్ డిజిటల్ డైరెక్టర్ బ్రహ్మానంద పాత్ర, ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఉద్యోగి మోతీలాల్ నాయక్, బి.నాగేశ్వరరావు. రాధాకృష్ణ, రామసుబ్బయ్య, జి.వి రామకృష్ణా రావు, ఏవీసుబ్బారెడ్డి, భూమిరెడ్డి శ్రీ వర్ధన్ రెడ్డి, పాలేశ్వరరావు, గంగవరపు సుధీర్ కుమార్, దీపిక పొన్నకంటి, శశికృష్ణ పొన్నకంటి, తాడుక అరవింద్, చెన్ను మౌనిక, నాగ భూషన్ రెడ్డి, త్రీ అటామ్ లీవ్స్ సంస్థలపై న్యాయపరమైన చర్యలకు సిఫార్సు చేశారు.

76 పేజీల నివేదిక?

డిజిటల్ కార్పోరేషన్ పేరుతో రూ.171.9 కోట్లను ఖర్చు చేయగా వాటిలో రూ.139.28కోట్లను విడుదల చేశారు. ఏపీడీసీలో జరిగిన అక్రమాలపై 76 పేజీల నివేదికను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ప్రభుత్వానికి అందచేసింది. యాత్ర 2 సినిమాలో నటించిన మళయాళ నటుడు మమ్ముట్టికి కూడా రూ.50లక్షల రుపాయలు ఏపీడీసీ నుంచి చెల్లింపులు జరిపినట్టు విజిలెన్స్ నివేదికలో పేర్కొన్నారు. వీడియో కంటెంట్ తయారీ పేరుతో భారీగా నిధులను మళ్ళించారు. తాత్కలిక ఉద్యోగులుగా చేరిన వారిలో కొందరికి అనూహ్య ప్రయోజనాలు చేకూర్చినట్టు నివేదిక పేర్కొంది. న్యాయమూర్తులను దూషించిన కేసులో సీబీఐ అరెస్ట్ చేసిన నిందితులకు కూడా ఏపీడీసీలో ఉద్యోగులుగా కొనసాగినట్టు విజిలెన్స్ గుర్తించింది.

# కాకాణికి బిగిస్తున్న ఉచ్చు

**నెల్లూరు, మార్చి 27, పెన్ పవర్:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్నారు.. నెల్లూరు జిల్లా వైసీపీలో అంతో ఇంతో యాక్టివ్‌గా ఉన్న కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తుండటం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది.. తాజాగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టిన కేసులో మాజీ మంత్రిపై కేసు నమోదు చేశారు. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌లో గ్రావెల్ కుంభకోణం వెనుక కూడా కాకాణి హస్తం ఉన్నట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ పరిణామాలతో కాకాణికి కష్టకాలం తప్పదంటున్నారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టుకు రంగం సిద్దమైనట్లు జరుగుతున్న ప్రచారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది . ఇప్పటివరకు జిల్లాలో ఇద్దరూ మాజీ మంత్రులు కాకాణి, సోమిరెడ్డిల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం పోలీసుల రికార్డులకు ఎక్కింది. ఓ మైన్ ని కొల్లగొట్టి అక్రమంగా 250 కోట్ల రూపాయలకు పైగా దోచేసినట్లు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపణలు మేరకు మైనింగ్, పోలీసు అధికారులు రంగంలోకి దిగారు. ఇప్పటికే ఈ అభియోగంపై కేసులు కూడా నమోదు చేశారు. మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఈ కేసులో నాలుగో నిందితుడిగా చేర్చారు. ఈ నేపథ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు త్వరలోనే ఉంటుందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.వైసీపీ ప్రభుత్వ హయాంలో సైదాపురం మండలం పరిధిలో ఉన్న మైన్లలో భారీగా తవ్వకాలు జరిగాయి. ఆ క్రమంలోనే పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్స్‌లో అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజం కొల్లగొట్టినట్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. అక్కడ కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద రాష్ట్ర సరిహద్దులు దాటింది. ఇతర దేశాల్లో ఆ ఖనిజానికి డిమాండ్ బాగా ఉండటంతో ధర కూడా బాగానే పలికిందంట. దాంతో మైనింగ్ నిర్వహించిన వారు కోట్లకు పడగలెత్తారు.అదంతా అక్రమమని గతంలోనే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్ర మైనింగ్ శాఖతో పాటు కేంద్ర మైనింగ్ శాఖలకు కూడా ఫిర్యాదు చేశారు. 250 కోట్ల విలువైన ఖనిజ సంపాదన దోచుకున్నారని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. అప్పట్లో ప్రభుత్వం వైసీపీది ఉండడంతో కాకాని గోవర్ధన్ రెడ్డి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైసిపి ప్రభుత్వంలో ఇదే రుస్తుం మైన్స్ వద్ద సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి క్వార్ట్జ్ ఖనిజం అక్రమంగా తరలిపోతుందని మూడురోజులపాటు సత్యాగ్రహ దీక్ష కూడా చేశారు. మైనింగ్ లోడ్లతో రవాణాకు సిద్ధంగా ఉన్న 40 లారీలను టీడీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. అప్పట్లో అది పెద్ద కలకలమే రేపింది.వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరగదని భావించిన సోమిరెడ్డి కేంద్ర మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేశారు. కేంద్రం ఆదేశాలకు తోడు రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఈ కేసుకు ప్రాణం వచ్చింది. ఇటీవల ఇదే అంశాన్ని ఆయన అసెంబ్లీలో కూడా ప్రస్తావించారు. తనపై హిజ్రాలతో దాడి చేపించారని చెప్పుకొచ్చారు. ఆ క్రమంలో తాజాగా ఈ మైన్స్ నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టి దోచుకున్నారంటూ మైన్స్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.అప్పటి వరకు ఆ క్వారీ వైపు కన్నెత్తి కూడా చూడని మైనింగ్ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి దోచుకుపోయిన క్వార్ట్జ్ విలువ రూ.250 కోట్లకు పైగా ఉంటుందని లెక్కలు కట్టారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో మొదట ముగ్గురిపై కేసు కట్టారు. కాకాణి ప్రధాన అనుచరులు ముగ్గురి పేర్లతో తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఈ ముగ్గురు పోలీసులు తమ వద్దకు రాకముందే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. తాజాగా మరో ఏడుగురిని ఈ కేసులో చేర్చారు.ప్రస్తుతం ఈ అంశం నెల్లూరు జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా వైసీపీ నేతలు అరెస్ట్ అవుతున్న నేపథ్యంలో కాకాణి అరెస్టు ఖాయమన్న ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడంతో కాకాణి ముందు వరుసలో ఉంటున్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఆయనపైన దృష్టి పెట్టిందంటున్నారు. మరోవైపు ఈ కేసు పై కాకాని గోవర్ధన్ రెడ్డి స్పందిస్తూ.. కేసుల నమోదు కొత్త విషయం ఏమి కాదని.. కేసులు పెట్టి బెదిరిస్తే భయపడే ప్రసక్తే లేదంటుండటం విశేషం.ఈ అంశంపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని కాకాణి స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత పరిణామాలను గమనిస్తే మాజీ మంత్రి కాకాణి చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసిన కేసులో ప్రభుత్వం సిట్‌ను నియమించింది. ఎంపీ సంతకాల ఫోర్జరీ కేసులో సైతం కాకాణిని నిందితుడిగా చేర్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ గమనిస్తే గత ప్రభుత్వంలో మంత్రిగా నెల్లూరు జిల్లాలో చక్రం తిప్పిన కాకాణికి జైలు గండం పొంచి ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రవీణ్ మృతికి ఆ రెడ్ కారే కారణమా...

**రాజమండ్రి, మార్చి 27, పెన్ పవర్:** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద వద్ద పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ చనిపోయి కనిపించడం తెలుగు రాష్ట్రాలను షేక్ చేస్తోంది. ప్రవీణ్‌ది రోడ్డు ప్రమాదమని అనుకున్నప్పటికీ పాస్టర్లు మాత్రం ఇది హత్యగా అనుమానిస్తున్నారు. అందుకే ఈ కేసు చాలా సీరియస్ అయింది. ప్రభుత్వం కూడా సమగ్ర విచారణకు ఆదేశించింది. ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేస్తున్న పోలీసులు వివిధ కోణాల్లో కేసు విచారణ చేస్తున్నారు. అర్ధరాత్రి వేల చనిపోయినట్టు గుర్తించిన పోలీసు?ల ఆ టైంలో ఏం జరిగిందో తెలుసుకుంటున్నారు. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ నేతృత్వంలో ఇద్దరు సీఐలు, ఎస్సైలతో కూడిన టీం ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఇప్పటి వరకు జరిగిన విచారణలో కీలకమైన ఆధారాలు సేకరించారు. ఇంకా ఎవరి వద్దైనా ఆధారాలు ఉంటే పోలీసులకు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. కొవ్వూరు టోల్ గేట్ సమీపంలో ప్రవీణ్ టూవీలర్‌పై వెళ్తున్న సీసీటీవీ ఫుటేజ్ లభించింది. వాటి ఆధారంగా కేసును ఎనలైజ్ చేసిన పోలీసులు రాత్రి సోమవారం రాత్రి 11.43 గంటలకు ప్రమాదం జరిగినట్టు అనుమానిస్తున్నారు. టోల్ గేట్ నుంచి 11.31 నిమిషాలకు బయల్దేరిన తర్వాత ప్రమాదం జరిగిన 11. 43 నిమిషాల మధ్య ఏం జరిగిందనేది ఇప్పుడు కేసులో కీలకం. ఈ టోల్‌గేట్‌ను దాటుకొని ప్రవీణ్ వెళ్లిన వాహనంతోపాటు మరికొన్ని వాహనాలు అదే టైంలో అటుగా వెళ్లాయి. ఐదు వాహనాల్లో ఓ రెడ్ కలర్ కారు కూడా ఉంది. అది ప్రవీణ్ టూతోపాటే ముందుకు మూవ్ అయింది. ఇప్పుడు పోలీసులు ఆ కారుపై కూడా ఫోకస్ పెట్టారు. ఆ కారులో ఎవరు ప్రయాణించారు. మిగతా వాహనాలపై కూడా దృష్టి పెట్టారు. ప్రవీణ్ కుమార్ ఫోన్ కాల్‌డేటాను కూడా పోలీసులు ఎనాలసిస్ చేస్తున్నారు. ఆఖరి కాల్ రామ్మోహన్ ఆర్‌జేవైకి వెళ్లిందని పోలీసులు చెప్పారు. డెడ్‌బాడీ గురించి తెలిసిన తర్వాత ఆఖరి ఫోన్‌కాల్ చేసిన వ్యక్తికే ఫోన్ చేసి రప్పించారు. రామ్మోహన్ అతని భార్య వచ్చారు. వచ్చిన తర్వాత డెడ్‌బాడీ ప్రవీణ?కుమార్‌ది అని అన్నారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు చేరవేశారు. హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్‌కుమార్ తెలుగు రాష్ట్రాల్లోనే పెను సంచలనంగా మారింది. హైదరాబాద్ నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు అనుమాస్పద మృతిగా కేసు పెట్టారు. ఓవైపు కుటుంబ సభ్యులు, మరోవైపు పాస్టర్ల డిమాండ్‌తో ఈ కేసులో సమగ్ర దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. కుటుంబ సభ్యుల సమక్షంలోనే పోస్టుమార్టం కూడా పూర్తి చేశారు. ప్రస్తుతానికి పోలీసులు విచారిస్తున్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎగ్జిక్యూటివ్ మేజిజస్ట్రేట్‌తో దర్యాప్తు చేయనున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. మృతదేహం తీసుకెళ్లకుండానే పాస్టర్లు ఆందోళన చేపట్టారు. దీనిపై చాలా అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం, అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రావాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న వారిని, కుటుంబ సభ్యులను ఒప్పించి డెడ్‌బాడీని హైదరాబాద్‌కు తరలించారు. ప్రవీణ్ మరణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనితగ్ర్భ్భాంతి వ్యక్తం చేశారు. కచ్చితంగా ఇది హత్య అయితే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# లిక్కర్ స్కామ్ డొంక కదులుతోంది...




**రాజమండ్రి, మార్చి 27, పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ కు లిక్కర్ స్కామ్ మెడకు చుట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. లిక్కర్ స్కామ్ లో దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల మేరకు కుంభకోణం జరిగినట్లు నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు లోక్ సభలో ప్రస్తావించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ స్కామ్ పై వేగంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. లిక్కర్ స్కామ్ పై సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరాలా? లేక సిట్ ను ఏర్పాటు చేసి విచారణ చేయించాలా? అన్న దానిపై చంద్రబాబు నేడో, రేపో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఈరోజు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి చర్చించడం కూడా దీనికి ప్రాధాన్యత లభించింది. గత జగన్ హయాంలో వైసీపీ ప్రభుత్వమే లిక్కర్ షాపులను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించింది. లిక్కర్ షాపులను నిర్వహించడమే కాకుండా కేవలం నగదు లావాదేవీలను మాత్రమే అనుమతించింది. ఐదేళ్ల పాటు డిజిటల్ లావాదేవీలను అనుమతించకపోవడంతో అప్పటి కూటమి పార్టీల నేతలు కూడా లిక్కర్ లో భారీగా స్కామ్ జరిగినట్లు ఆరోపించారు. ఎన్నికలకు ముందు విమర్శలు చేశారు. నగదును మందుబాబుల నుంచి వసూలు చేసి వైసీపీ అగ్రనేతల ఇళ్లకు వెళ్లాయన్న ఆరోపణలు కూడా చేశారు. ఇదే సమయంలో లిక్కర్ దుకాణంలో అప్పుడు ప్రయివేటు సిబ్బందిని నియమించడంతో పాటు వారు వసూలు చేసిన డబ్బులు ఎక్కడకు వెళ్లాయన్న దానిపై విచారణ ప్రారంభం కానుంది. అయితే ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాత్రం దుబాయ్ కు నాలుగు వేల కోట్ల రూపాయలు మద్యం ద్వారా వచ్చిన డబ్బులు పంపారని, మనీలాండరింగ్ కు పాల్పడ్డారంటూ ఆరోపణలు చేయడమే కాకుండా కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలసి ఈడీ దర్యాప్తునకు ఆదేశించాలని ఆయన కోరడంతో ఇప్పుడు ఈడీ, సీబీఐ చేత దర్యాప్తు చేయించుతారా? లేక రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేసి విచారణ చేపట్టి చర్యలు చేపడుతుందా? అన్నది నిర్ణయం జరగకపోయినా రెండు మూడు రోజుల్లోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఈ మద్యం స్కామ్ లో ఉన్న సునీల్ రెడ్డి కోసం కూడా గాలింపు చర్యలు చేపట్టాని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.ప్రముఖ బాండ్లను తొలగించడం, నాసిరకం బ్రాండ్లను పెట్టడంతో పాటు 20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డిస్టలరీ కంపెనీల వద్ద నుంచి పెద్దయెత్తున ముడుపులు స్వీకరించారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అతి పెద్ద కుంభకోణమని టీడీపీ నేతలు పదే పదే చెబుతుండటంతో రాష్ట్ర ప్రభుత్వమే ఈ దర్యాప్తు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. సీబీఐ అంటే మళ్లీ జాప్యం జరిగే అవకాశముందని భావించి రాష్ట్ర ప్రభుత్వమే స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం ను ఏర్పాటు చేసి జగన్ ను అరెస్ట్ చేయడానికి అవసరమైన అన్ని దారులు వెతుకుతున్నట్లే కనిపిస్తుంది. దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించే పనిలో అధికారులున్నట్లు తెలిసింది.

# ఇంటర్ పరీక్షా విధానంలో మార్పులు

**విజయవాడ, మార్చి 27, పెన్ పవర్:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్ష విధానంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. వీటిని 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయనున్నారు. మొదటిసారిగా ఇంటర్ విద్యలో ఒక్క మార్కు ప్రశ్నలను ప్రవేశపెడుతున్నారు. ఈ మేరకు ఇంటర్ సిలబస్, ప్రశ్నపత్రాల నమూనాలో ఇంటర్మీడియట్ బోర్డు పలు మార్పులు చేసింది. ఈ మార్పుల వివరాలను తాజాగా జూనియర్ కళాశాలలకు పంపింది. ఇంటర్ మొదటి ఏడాదిలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశపెడుతున్నారు. ఈ ఏడాది పదో తరగతిలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీన్ని వచ్చే ఏడాదికి ఇంటర్మీడియట్‌కు పొడిగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఇప్పటివరకు ఇంటర్ గణితంలో ఏ, బీ పేపర్లు ఉండగా 75 మార్కుల చొప్పున 150 మార్కులకు నిర్వహిస్తున్నారు. ఇకపై పబ్లిక్ పరీక్షల్లో ఈ రెండూ కలిపి ఒక్క పేపర్‌గానే ఇవ్వనున్నారు. మార్కులు సైతం వందకు కుదిస్తున్నారు. దీంతో వచ్చే ఏడాది ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులందరూ మ్యాథమెటిక్స్ ఒక్క పేపర్ వంద మార్కులకు పరీక్ష రాయాల్సి ఉంటుంది.అలాగే భౌతిక, రసాయనశాస్త్రాలు ఇప్పటివరకు 60 మార్కుల చొప్పున ఉండగా.. ఈ మార్కులు 85కి పెరిగాయి. మొదటి ఏడాదిలోని 15 మార్కులు, రెండో ఏడాదిలోని 15 మార్కులు కలిపి 30 మార్కులకు ప్రాక్టికల్స్ ఉంటాయి. బైపీసీలోని వృక్ష, జంతుశాస్త్ర సబ్జెక్టులు రెండింటిని కలిపి ఒకే పేపర్‌గా ఇవ్వనున్నారు. దీనిని జీవశాస్త్రంగా పిలుస్తారు. ఇందులో 43 మార్కులకు వృక్ష శాస్త్రం, 42 మార్కులకు జంతుశాస్త్రం ఉంటుంది. మొత్తం 85 మార్కులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. సీఈసీ గ్రూపులో కామర్స్, అకౌంటెన్సీ కలిపి 50 మార్కుల చొప్పున ఒక పేపర్ ఉంటుంది. తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం సబ్జెక్టులకు ఎలాంటి మార్పు చేయలేదు. ఆంగ్లం, కామర్స్‌లో అకౌంటెన్సీ మినహా మిగతా అన్ని సబ్జెక్టుల ప్రశ్నపత్రాల్లోనూ నాలుగు సెక్షన్లు ఉంటాయి. సైన్సు గ్రూపుల్లో ఐదు సబ్జెక్టులు మాత్రమే ఉంటాయి. అన్ని పేపర్లలోనూ ఒక్క మార్కు ప్రశ్నలు ఉంటాయి. సీబీఎస్ఈ విధానంలో వీటిని ప్రవేశపెట్టారు.వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొత్తం పనిదినాలు 314 ఉన్నాయి. ఇందులో 79 సెలవులు ఉన్నాయి. మిగతా 235 రోజులు తరగతులు కొనసాగుతాయి. ఈ మేరకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తున్నందున విద్యా సంవత్సరంలోనూ మార్పు చేసింది. ఏప్రిల్ ఒకటి నుంచి ఇంటర్ విద్యార్థులకు క్లాసులు పునఃప్రారంభమవుతాయి. ఏప్రిల్ 23 వరకు తరగతులు నిర్వహించి, 24 నుంచి జూన్ ఒకటి వరకు సెలవులు ఇస్తారు. దసరా సెలవులు సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 5 వరకు, సంక్రాంతి సెలవులు జనవరి 10 నుంచి 18 వరకు ఉంటాయి. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరిలో, పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది మార్చిలో ఉంటాయి.

# రాజస్థాన్‌కు బుర్ర లేదు.. రూ.11 కోట్లిచ్చి 8వ స్థానంలో ఆడిస్తున్నారు: మాజీ క్రికెటర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ సీజన్ 18 లో రాజస్థాన్ రాయల్స్ ఇంకా బోణీ కొట్టలేదు. ఆడిన రెండు మ్యాచ్ లో ఆ జట్టును పరాజయాలే పలకరించాయి. తొలి మ్యాచ్ లో సన్ రైజర్స్ చేతిలో చిత్తుగా ఓడిన రాజస్థాన్.. బుధవారం (మార్చి 26) కోల్ కతా రైడర్స్ తో జరిగిన మ్యాచ్ లో కనీస పోటీ ఇవ్వకుండానే ఓటమిపాలయింది. సొంతగడ్డపై ఓడిపోవడం రాజస్థాన్ కు పెద్ద ఎదురు దెబ్బ. ఈ ఓటమిపై మాజీ న్యూజిలాండ్ క్రికెటర్ సైమన్ డౌల్ స్పందించాడు. స్టార్ ఆటగాడు షిమ్రోన్ హెట్ మేయర్ ను రాజస్థాన్ సరిగ్గా వినియోగించుకోలేదని మండిపడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ వ్యూహాలను సైమన్ డౌల్ ప్రశ్నించాడు. స్టార్ బ్యాటర్లు ఔటైన తర్వాత జట్టు యాజమాన్యం షిమ్రాన్ హెట్‌మైర్‌ను 8వ స్థానంలో ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించాడు. " రాజస్థాన్ జట్టు షిమ్రాన్ హెట్మైర్‌ను ఎందుకు బ్యాటింగ్ ఆర్డర్ లో చివర్లో పంపిస్తున్నారు. రూ.11 కోట్ల రూపాయలకు అతన్ని రిటైన్ చేసుకున్నారు. మ్యాచ్ లో అతన్ని 8వ స్థానంలో బ్యాటింగ్ చేశాడు. హెట్ మేయర్ గయానా తరపున 3 లేదా 4వ స్థానంలో బ్యాటింగ్ చేసేవాడు. ఇదో చెత్త ప్రణాళిక. దూబేను ఎందుకు హెట్ మేయర్ కంటే ముందు బ్యాటింగ్ కు పంపిస్తున్నారు".అని క్రిక్‌బజ్‌లో మాట్లాడుతూ డౌల్ అన్నాడు. సన్ రైజర్స్ తో జరిగిన తొలి మ్యాచ్ లో హెట్ మేయర్ ఆరో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చాడు. ఈ మ్యాచ్ లో 23 బంతుల్లోనే నాలుగుకు సిక్సర్లతో 41 పరుగులు చేశాడు. గౌహతీ వేదికగా నిన్న కేకేఆర్ తో జరిగిన మ్యాచ్ లో 8 స్థానంలో వచ్చి 8 బంతుల్లో 7 పరుగులే చేసి ఔటయ్యాడు. అతని కంటే ముందు బ్యాటింగ్ కు వచ్చిన దూబే, హసరంగా విఫలమయ్యారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్ పై జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్‌రైడర్స్ 8 వికెట్ల తేడాతో సునాయాస విజయాన్ని అందుకుంది.ఓపెనర్ క్వింటన్ డి కాక్ (61 బంతుల్లో 97: 8 ఫోర్లు, 6 సిక్సర్లు) ఒంటి చేత్తో కేకేఆర్ ను గెలిపించాడు. మరోవైపు టోర్నీలో రాజస్థాన్ రాయల్స్ వరుసగా రెండు మ్యాచ్ ల్లోనూ ఓడింది. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో రాజస్థాన్ రాయల్స్ 9 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో కోల్‌కతా నైట్‌రైడర్స్ 17.3 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 153 పరుగులు చేసి గెలిచింది.

# ధోనీనే నన్ను ఐపీఎల్ ఆడమన్నాడు.. కానీ కుదరలేదు: బంగ్లాదేశ్ క్రికెటర్




**హైదరాబాద్ పెన్ పవర్:** 2016లో జరిగిన టీ20 వరల్డ్ కప్ లో గ్రూప్ దశలో బంగ్లాదేశ్ పై టీమిండియా ఒక్క పరుగు తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. ధోనీ అద్భుత కెప్టెన్సీతో భారత్ బంగ్లాపై గట్టెక్కి సెమీస్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఈ మ్యాచ్ లో బంగ్లాదేశ్ బ్యాటర్ సబీర్ రహమాన్ ను ధోనీ స్టంపింగ్ చేసిన విధానం హైలెట్ గా నిలిచింది. రైనా బౌలింగ్ లో మహేంద్రుడు మెరుపు వేగంతో చేసిన స్టంపింగ్ మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. ఈ మ్యాచ్ ను గుర్తు చేసుకుంటూ బంగ్లాదేశ్ బ్యాటర్ సబీర్ రహమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సబీర్ రహమాన్ మాట్లాడుతూ.. " 2016 టీ20 వరల్డ్ కప్ లో ధోనీ నన్ను స్టంపౌట్ చేశాడు. మేము మళ్ళీ 2019 వన్డే వరల్డ్ కప్ లో భారత్ తో ఆడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్ లో నేను పాఠం నేర్చుకున్నాను. ధోనీకి ఔట్ చేసే అవకాశం ఇవ్వలేదు. 2016 బెంగుళూరు వేదికగా టీమిండియాపై మ్యాచ్ ఆడుతున్నప్పుడు ధోనీ నన్ను ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడాలని చెప్పాడు. కానీ అప్పుడు జాతీయ జట్టుతో ఉన్న కమ్మిట్ మెంట్ ల కారణంగా ఆటగాళ్లకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు పర్మిషన్ ఇవ్వలేదు. దీంతో నేను ఐపీఎల్ ఆడే అవకాశం కోల్పోయాను". అని ఈ బంగ్లా క్రికెటర్ శుక్రవారం క్రిక్‌ఫ్రెంజీ ఫేస్‌బుక్ లైవ్‌లో అన్నారు. సబీర్ రహమాన్ ప్రస్తుతం బంగ్లాదేశ్ జట్టులో చోటు కోల్పోయాడు. గతంలో బంగ్లాదేశ్ మిడిల్ ఆర్డర్ లో తమ టైమింగ్ తో అద్భుతమైన షాట్లు ఆడేవాడు. చివరిసారిగా 2022 లో పాకిస్థాన్ పై టీ20 మ్యాచ్ ఆడాడు. 33 ఏళ్ళ ఈ బంగ్లా బ్యాటర్.. అంతర్జాతీయ క్రికెట్ లో 11 టెస్టులు, 66 వన్డేలు, 48 టీ20 మ్యాచ్ లు ఆడాడు. ఇటీవలే జరిగిన బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో విధ్వంసమే సృష్టించాడు. 200 పైగా స్ట్రైక్ రేట్ తో పరుగులు చేశాడు. ఒక మ్యాచ్ లో 33 బంతుల్లోనే 9 సిక్సర్లు.. 3 ఫోర్లతో 82 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.

# రాజస్థాన్‌పై డికాక్ హైలెట్ క్యాచ్.. హెల్మెట్ తీసి కూల్‌గా పట్టేశాడు



**హైదరాబాద్ పెన్ పవర్:** గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్ పై జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఓపెనర్ క్వింటన్ డి కాక్ (61 బంతుల్లో 97: 8 ఫోర్లు, 6 సిక్సర్లు) ఒంటి చేత్తో తమ జట్టును గెలిపించాడు. బౌలర్లకు అనుకూలంగా ఉన్న పిచ్ పై బౌండరీలతో హోరెత్తించాడు. బ్యాటింగ్ భారాన్ని మొత్తం ఒక్కడే మోస్తూ కేకేఆర్ కు టోర్నీలో తొలి విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ లో డికాక్ ఇన్నింగ్స్ హైలెట్ గా నిలిచింది. సెంచరీ మిస్ అయినా ఐపీఎల్ లో వన్ ఆఫ్ ది గ్రేటెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. డికాక్ సెంచరీతో పాటు తన వికెట్ కీపింగ్ లోనూ తెలివి ప్రదర్శించాడు. ఆకట్టుకునే క్యాచ్ తో అందరినీ షాక్ కు గురి చేశాడు. ఇన్నింగ్స్ 8 వ ఓవర్ మూడో బంతికి రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్.. వరుణ్ చక్రవర్తి బౌలింగ్ లో సిక్సర్ బాది మంచి జోరు మీదున్నాడు. ఇదే ఊపులో మరో సిక్సర్ కొట్టాలని ఐదో బంతిని భారీ షాట్ కు ప్రయత్నించి గాల్లోకి లేపాడు. టైమింగ్ సరిగా కుదరకపోవడంతో బంతి అక్కడే లేచింది. ఈ సమయంలో డికాక్ తన సమయస్ఫూర్తి చూపించాడు. హెల్మెట్ తీసేసి క్యాచ్ అందుకున్నాడు. క్యాచ్ బాగా హైట్ వెళ్లడంతో హెల్మెట్ అడ్డుగా ఉందని గ్రహించిన డికాక్.. హెల్మెట్ కింద పడేసి మిడ్ పిచ్ లోకి వచ్చి క్యాచ్ అందుకోవడం సోషల్ మీడియాలో నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది.

ఈ మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐపీఎల్%-%18లో బోణీ చేసింది. రాజస్తాన్ రాయల్స్ మళ్లీ ఓడింది. ఛేజింగ్‌లో క్వింటన్ డికాక్ (61 బాల్స్‌లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 97 నాటౌట్) చెలరేగడంతో.. బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో కోల్‌కతా 8 వికెట్ల తేడాతో రాయల్స్‌పై నెగ్గింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్ 20 ఓవర్లలో 151/9 స్కోరు చేసింది. తర్వాత కోల్‌కతా 17.3 ఓవర్లలో 153/2 స్కోరు చేసింది. రఘువంశీ (22 నాటౌట్) ఫర్వాలేదనిపించాడు. డికాక్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.



శ్రమలేని గాంభీర్యం: మేఘా శుక్లా అందం మరియు విశ్వాసాన్ని బంధించింది

# 'సూపర్‌స్టార్ స్క్వేర్' కమింగ్ సూన్..!



కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' సినిమాను రజనీకాంత్ పూర్తి చేసిన విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందిన కూలీ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. కూలీ సినిమాలో రజనీకాంత్ మాత్రమే కాకుండా టాలీవుడ్ కింగ్ నాగార్జున, కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర, మలయాళ స్టార్ నటుడు సౌబిన్ షాహిర్ లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కూలీ సినిమా స్టార్ కాస్టింగ్ భారీగా ఉండటంతో అంచనాలు అదే స్థాయిలో ఉన్నాయి. కూలీ సినిమాకు ఏమాత్రం తగ్గకుండా రజనీకాంత్ తదుపరి సినిమా 'జైలర్ 2' ఉండబోతుంది.నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో రూపొందిన జైలర్ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. రజనీకాంత్ కెరీర్ ఖతం అనుకుంటున్న సమయంలో వచ్చిన జైలర్ సినిమా అత్యధిక వసూళ్లు నమోదు చేసి రికార్డ్ ని నమోదు చేసిన విషయం తెల్సిందే. రజనీకాంత్‌కి జైలర్ సినిమా కచ్చితంగా మరో అయిదు సంవత్సరాల వరకు వరుస సినిమాలు చేసే విధంగా బూస్ట్‌ను ఇచ్చింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. జైలర్ సూపర్ హిట్ అయిన నేపథ్యంలో ఆ సినిమాకు సీక్వెల్‌ను చేయాలని నెల్సన్ దిలీప్ అప్పుడే నిర్ణయించుకున్నాడు. దాదాపు ఏడాది పాటు వర్క్ చేసి చివరకు సినిమా స్క్రిప్ట్‌ను రెడీ చేశాడు. ఇటీవలే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయింది.రజనీకాంత్ జైలర్ సినిమాలో మరో సూపర్ స్టార్ నటించే అవకాశాలు ఉన్నాయి. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ జైలర్ 2 లో నటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోహన్ లాల్ హీరోగా నటించిన ఎల్ 2 సినిమా రేపు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ నేపథ్యంలో మీడియా సమావేశంలో మోహన్ లాల్ పాల్గొన్నారు. ఆ సమయంలోనే తాను ఎల్ 2 సినిమాతో బిజీగా ఉన్న సమయంలో కోలీవుడ్ నుంచి చాలా సినిమాలు వచ్చాయి. వాటికి నేను ఒప్పుకోలేక పోయాను. ఎల్ 2 సినిమాను ముగించిన నేపథ్యంలో త్వరలోనే తమిళ్ సినిమాల్లో నటిస్తాను అన్నాడు. అంతే కాకుండా జైలర్ 2 సినిమా కోసం తనను సంప్రదించారని కూడా మోహన్ లాల్ చెప్పుకొచ్చాడు.జైలర్ 2 మేకర్స్ పిలిస్తే తప్పకుండా ఆ సినిమాలో నటించేందుకు సిద్ధం అంటూ మోహన్ లాల్ ఓపెన్‌గా ప్రకటించాడు. దాంతో నెల్సన్ దిలీప్ కచ్చితంగా మోహన్ లాల్‌ను సంప్రదించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమాలో మరో సూపర్ స్టార్ మోహన్ లాల్ నటిస్తే ఏ రేంజ్‌లో క్రేజ్ ఉంటుందో, ఏ స్థాయిలో సినిమాకు బజ్ క్రియేట్ అవుతుందో ఊహకు సైతం అందడం లేదు. ఇలాంటి ఒక క్రేజీ ప్రాజెక్ట్‌ను నెల్సన్ దిలీప్ ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తే కచ్చితంగా ఆయన జన్మ ధన్యం అంటూ సినీ ప్రేమికులు అంటున్నారు. ఈ సూపర్ స్టార్ స్క్వేర్ సినిమా ఎప్పుడు వస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జైలర్‌లో రజనీకాంత్‌తో పాటు కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ నటించిన విషయం తెల్సిందే. కనుక సూపర్ స్టార్ స్క్వేర్ రిపీట్ అయితే జైలర్ 2 కూడా సెన్సేషనల్ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం.



కేవలం దుస్తులు మాత్రమే కాదు, సోనమ్ గ్రేస్ యొక్క ప్రకటన

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com